# తెలంగాణ కెరటం

**TELANGANA KERATAM**

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | గురువారం, | పేజీలు: 12

సంపుటి: 2 సంచిక: 280 | ఆగస్టు 15, 2024 | వెల:రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI




# తెలంగాణ కెరటం

**TELANGANA KERATAM**

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | గురువారం, | పేజీలు: 12

సంపుటి: 2 సంచిక: 280 | ఆగస్టు 15, 2024 | వెల:రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI




# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | గురువారం, | పేజీలు: 12

సంపుటి: 2 సంచిక: 280 | ఆగస్టు 15, 2024 | వెల: రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI




# తెలంగాణ కెరటం

**TELANGANA KERATAM**

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | గురువారం, | పేజీలు: 12
సంపుటి: 2 సంచిక: 280 | ఆగస్టు 15, 2024 | వెల: రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI


## నోటిఫికేషన్ విడుదల

- తెలంగాణలో ఉపఎన్నికకు నోటిఫికేషన్ విడుదల




హైదరాబాద్: తెలంగాణలో రాజ్యసభ ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. బిఆర్ఎస్ పార్టీతో పాటు రాజ్యసభ సభ్యత్వానికి కె. కేశవరావు రాజీనామా చేయడంతో ఖాళీ ఏర్పడింది. ఇవాళ్టి నుంచి ఈ నెల 21 వరకు నామినేషన్లను స్వీకరిస్తారని ఎన్నికల సంఘం తెలిపింది. ఆగస్టు 27న పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రకటిస్తారు. ఒకవేళ ఎన్నిక అవసరమైతే సెప్టెంబర్ 3న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. అదేరోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఎన్నికల సంఘం వివరించింది. కె కేశవరావు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే.





## 36 వేల కోట్ల రికార్డు

- అమెరికాలో రూ.31502 కోట్లు
- దక్షిణ కొరియాలో రూ.4500 కోట్లు
- తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ
- 25 కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు
- విజయవంతమైన సీఎం విదేశీ పర్యటన
- ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా ప్రణాళికలు

**హైదరాబాద్**

ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బృందం విదేశీ పర్యటన విజయవంతమైంది. పెట్టుబడుల లక్ష్య సాధనలో సరికొత్త రికార్డు నమోదైంది. గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణకు భారీగా పెట్టుబడులు వెల్లువెత్తాయి. అమెరికా పర్యటనలో రూ.31502 కోట్ల పెట్టుబడులు రాగా.. చివరి రెండు రోజుల దక్షిణ కొరియా పర్యటనలోనూ అదే స్పందన వెల్లువెత్తింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దక్షిణ కొరియాకు చెందిన ప్రపంచస్థాయి కంపెనీలు ముందుకు వచ్చాయి. రూ.4500 కోట్ల పెట్టుబడులకు అక్కడి కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాయి. దీంతో అమెరికా, దక్షిణ కొరియా పర్యటనతో మొత్తం రూ.36 వేల కోట్ల పెట్టుబడులను తెలంగాణ సాధించింది. మొత్తం 25 కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. ఆయా రంగాల్లో కొత్త సంస్థలు, కొత్త పరిశ్రమలతో వేలాది కొత్త ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి జనవరిలో దావోస్ లో జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొన్నారు. ఆ సందర్భంగా చేసుకున్న ఒప్పందాలతో రాష్ట్రానికి రూ.40232 కోట్ల పెట్టుబడులకు లైన్? కంపెనీలు సంసిద్ధత వ్యక్తం చేశాయి. తాజాగా అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలతో మరో రూ.36 వేల కోట్ల ఒప్పందాలు జరిగాయి. దీంతో ఎనిమిది నెలల్లోనే రాష్ట్ర ప్రభుత్వం రూ.76,232 కోట్ల మేర పెట్టుబడుల లక్ష్యాన్ని చేరుకోవటం సరికొత్త రికార్డు నమోదు చేసింది. దేశంలోనే పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. దక్షిణ కొరియాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి బృందం ప్రధానంగా ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్, ఇంధన స్టోరేజీ, టెక్స్ టైల్ రంగాలపై దృష్టి

11లో



## మా పోటీ పొరుగు రాష్ట్రాలతో కాదు
# ప్రపంచంతోనే...

- ఒక ట్రిలియన్ డాలర్ల తెలంగాణే మా సంకల్పం
- ప్రపంచ అవసరాలు తీర్చే ఫ్యూచర్ సిటీగా ఫోర్త్ సిటీ
- కాగ్నిజెంట్ నూతన ప్రాంగణ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఫ్యూచర్ సిటీలో కాగ్నిజెంట్‌కు ఆహ్వానం


11లో

**హైదరాబాద్**

తమ పోటీ పొరుగు రాష్ట్రాలతో కాదని ప్రపంచంతోనే తమ పోటీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను నిలపాలనేది తమ సంకల్పమని ముఖ్యమంత్రి తెలిపారు. కోకాపేటలో కాగ్నిజెంట్ నూతన ప్రాంగణాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 430 సంవత్సరాల చరిత్ర హైదరాబాద్ కు ఉందని, నగర స్థాపకుడు కులీకుతుబ్ షా నుంచి తన వరకు ఎవరు పాలించినా, ఎన్ని వ్యవస్థలు మారినా విధానాలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ హైదరాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని తెలిపారు.

## ఇకనుంచి
## క్యూ ఆర్ కోడ్ ద్వారా టిక్కెట్లు

### రైలు ప్రయాణికులకు అన్ని స్టేషన్లలోని టికెటింగ్ కౌంటర్లలో




దక్షిణ మధ్య రైల్వే యూ.టి.ఎస్. (జనరల్ బుకింగ్) & పి. ఆర్. ఎస్ (రిజర్వేషన్ )కౌంటర్లలో క్యూఆర్ కోడ్ సదుపాయంతో టిక్కెట్ల కొనుగోలు ఇకనుంచి మరింత సులభతరం . తొలిదశలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే లోని కొన్ని ప్రధాన స్టేషన్లలో ప్రవేశపెట్టిన సౌకర్యాన్ని ఇప్పుడు జోన్‌లోని అన్ని స్టేషన్‌లకు విస్తరించనున్నారు. దక్షిణ మధ్య రైల్వే వ్యాపార సౌలభ్యాన్ని మెరుగుపరచుకోవడం మరియు నగదు లావాదేవీలను తగ్గించడానికి డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహిస్తుంది. దీనికి అనుగుణంగా మరిన్ని మార్గాల్లో నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించడానికి మరియు జనరల్ బుకింగ్ & రిజర్వేషన్ కౌంటర్లలో డిజిటల్ చెల్లింపులను పెంచడానికి, దక్షిణ మధ్య రైల్వే టిక్కెట్ల కొనుగోలు కోసం క్యూఆర్ (క్విక్ రెస్పాన్స్) కోడ్ ద్వారా టిక్కెట్ ఛార్జీని చెల్లించే అదనపు సౌకర్యాన్ని ప్రవేశపెట్టింది. దీని ద్వారా టిక్కెట్లు కొనుగోలుచేయడానికి నగదు మరియు సరిపడే చిల్లరను తీసుకొని వెళ్ళే అవసరం లేకుండా టిక్కెట్లు

తరువాయి భాగం 11 లో



కలకత్తాలో మహిళా వైద్యురాలిపై అత్యాచారానికి నిరసనగా హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో జూనియర్ డాక్టర్లు, వైద్యులు చేపట్టిన నిరసన కు మద్దతు తెలిపి, మాట్లాడుతున్న మంత్రి సీతక్క

## కొత్త దరఖాస్తుదారులకూ గృహజ్యోతి

- విద్యుత్ ఉత్పత్తికి అన్ని జాగ్రత్తలు తీసుకోండి
- జెన్ కోలో టెక్నికల్ కమిటీ వేయండి
- కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి గృహ జ్యోతి పథకం వర్తింప చేయండి
- విద్యుత్ అధికారుల సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి



**హైదరాబాద్ :**

విద్యుత్ ఉత్పత్తి విషయంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. మహాత్మ జ్యోతిబా

### మహిళా సంఘాలు మరో అడుగు
# ముందుకెయ్యాలి

- మహిళా రక్షణలో ప్రభుత్వానికి చేయుతనివ్వాలి
- ఆర్థిక అభ్యున్నతిలో వాటి పాత్ర అమోఘం
- ప్రభుత్వ సంస్థలకు, బ్యాంకులకే రుణాలిచ్చే స్థాయికి ఎదిగాయి
- మహిళా సంక్షేమ పథకాలను ఎగతాళి చేస్తున్నారు
- వారికి మహిళా సంఘాలే బుద్ధిచెప్పాలి
- స్త్రీనిధి భవన నిర్మాణం కోసం హైదరాబాదులో స్థలం సీఎంతో చర్చించి త్వరలో నిర్ణయం
- స్త్రీనిధి సర్వసభ్య సమావేశంలో మంత్రి సీతక్క

11లో



### కేజ్రీవాల్, ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని
## సెప్టెంబర్ 2 వరకు పొడిగింపు.

న్యూ డిల్లీ ఆగష్టు 13 : మద్యం పాలసీ కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని ఢిల్లీ కోర్టు సెప్టెంబర్ 2 వరకు పొడిగించింది. జ్యుడీషియల్ కస్టడీ ముగియడంతో ఇద్దరు నేతలను వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక న్యాయమూర్తి కావేరి బవేజా ఎదుట హాజరుపరిచారు.

ఈ క్రమంలో న్యాయమూర్తి కస్టడీని పొడిగించారు. మద్యం పాలసీ కేసుకు సంబంధించిన కేసులో కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు గతంలో మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అయితే, సీబీఐ కేసులో ప్రస్తుతం ఆయన జ్యుడీషియల్ కస్టడీలో తీహార్ జైలు ఉన్నారు.

## జమ్మూ ఎన్‌కౌంటర్‌లో ఆర్మీ కెప్టెన్ మృతి..



జమ్మూ ఆగష్టు 14 : జమ్మూ ప్రాంతంలోని దోడా జిల్లాలో ఉగ్రవాదులకు, భద్రతా దళాలకు మధ్య జరుగుతున్న కాల్పుల పోరులో ఒక ఆర్మీ కెప్టెన్ మరణించగా మరో నలుగురు ఉగ్రవాదులు హతమైనట్లు అధికారులు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు రోజు జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో ఒక పౌరుడు గాయపడినట్లు వారు చెపపారు. శివ్‌గఢ్-అస్సార్ బెల్ట్‌లోని దట్టమైన అటవీ ప్రాంతంలో నక్కి ఉన్న ఉగ్రవాదుల కోసం భద్రతా దలాలు గాలింపు జరుపుతుండగా ఈ ఎన్‌కౌంటర్ జరిగింది.కాల్పులలో తీవ్రంగా గాయపడిన ఆర్మీ కెప్టెన్‌ను సైనిక ఆసుపత్రికి తరలించగా అక్కడ ఆయన మరణించారని అధికారులు చెప్పారు. కాగా, ఆ ప్రాంతంలో రక్తంతో తడిసిన నాలుగు గోనెసంచులు దొరికాయని, నలుగురు ఉగ్రవాదులు మరనించి ఉంటారని అనుమతిస్తున్నామని అధికారులు తెలిపారు. ఆ ప్రాంతంలో ఎం 4 కార్బైన్స్ కూడా లభించినట్లు వారు చెప్పారు. ఉగ్రవాదుల కోసం గాలింపు కొనసాగుతోందని వారు చెప్పారు.

### పంద్రాగస్టు నేపథ్యంలో భాగ్యనగరంలో
## భారీ పోలీసు బందోబస్తు

హైదరాబాద్ ఆగష్టు 14 :పంద్రాగస్టు నేపథ్యంలో భాగ్యనగరంలో భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గట్టి నిఘా పెట్టారు. ప్రధాన ప్రాంతాలతో పాటు సమస్యాత్మక ఏరియాల్లో భారీగా పోలీసులను మోహరించారు. గ్రేటర్ పరిధిలోని మూడు పోలీసు కమిషనరేట్ పరిధిలలో ఆయా కమిషనర్ల ఆధ్వర్యంలో నగరంలోని పలు ప్రాంతాలలో పోలీసులు ముందస్తుగా తనిఖీలు ముమ్మరం చేశారు. గోల్కొండ కోటలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించనున్న నేపథ్యంలో గోల్కొండ ప్రాంతంతో పాటు అటువైపుగా వెళ్లే దారుల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. అడుగడుగునా సోదాలు నిర్వహిస్తున్నారు.నగరంలోని అన్ని ప్రాంతాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటుచేశారు. బంగ్లాదేశ్ అల్లర్ల నేపథ్యంలో ఇంటెలిజెన్స్ హెచ్చరికల మేరకు గతంలో ఎన్నడూలేనివిధంగా పోలీసులను మోహరించి .ప్రతి కదలికలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటుచేశారు. పోలీసు బలగాలతో పాటు సుమారు రెండువేల మంది ప్రత్యేక దళాలతో నగరాన్ని జల్లెడ పడుతున్నారు. నగరంలోని ప్రతి ప్రాంతంలో ఏర్పాటుచేసిన సిసి కెమెరాలలో నిక్షిప్తమైన చిత్రాలతో పోలీసులను అప్రమత్తం చేస్తున్నారు.

# మాదకద్రవ్యాలతో భవిష్యత్ నాశనం

**-మత్తు అనే మహమ్మారికి యువత బానిస కావద్దు**
**-అవగాహనపై 2కె రన్**
**-సర్కిల్ సీఐ శ్రీను, ఎస్ఐ నీరేష్**




తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 14:మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యమని,మాదకద్రవ్యాలతో భవిష్యత్ నాశనం అవుతుందని సర్కిల్ సీఐ ఎల్ శ్రీను, ఎస్ఐ నీరేష్ అన్నారు. యువత, విద్యార్థులు డ్రగ్స్‌కు అలవాటు పడకుండా అవగాహన పెంపొందించే దిశగా జిల్లా పోలీస్ శాఖ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలోస్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి పాత బస్టాండ్ వరకు విద్యార్థులతో కలిసి మాదక ద్రవ్యాల నిర్మూలనపై 2కె రన్ నిర్వహించారు. అనంతరం గంజాయి, డ్రక్స్, ఇతర మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్ఐ మాట్లాడుతూ.సమాజ మార్పులోనూ, నవ సమాజ నిర్మాణంలోనూ యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మత్తు అనే మహమ్మారికి యువత బానిసలుగా మారవద్దని సూచించారు. మాదక ద్రవ్యాలు మనుషుల జీవితాలను నాశనం చేస్తాయని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ చెడు అలవాట్లకు ఆకర్షితులు కావొద్దని సూచించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కు అలవాటుపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమ వుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని అన్నారు. అలాగే సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి నియంత్రణకై టాక్స్ కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎక్కడైనా మత్తు పదార్థాలు సేవిస్తున్న రవాణా విక్రయాలు పాల్పడుతున్న వెంటనే డయల్ 100 లేదా 8712667100 సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి, అధ్యాపకులు,పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ నారాయణమ్మకు విప్లవ జోహార్లు..

**- నివాళులు అర్పించిన మిత్ర సంఘాల నేతలు..**



మేడ్చల్ మల్కాజ్గిరి, ఆగస్టు 14 (తెలంగాణ కెరటం)ఉమ్మడి విప్లవ కమ్యూనిస్టు ఉద్యమంలో ఎంతోమంది విప్లవకారులు తమ ప్రియమైన అమ్మగా, అక్కగా ప్రేమతో పిలుచుకునే నారాయణమ్మ మరణవార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఐ.ఎఫ్.టి.యు(శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి, హైదరాబాద్ జంటనగరాల కన్వీనర్ బడిగే వెంకటేశ్వర్లు, భారత ప్రగతిశీల మహిళా సంఘం (ఐపిఓడబ్ల్యూ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పెర్క సునీత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరులో 2024, ఆగస్టు14 ఉదయం ఆమే తీవ్ర అస్వస్థతకు గురై మరణించారని వెల్లడించారు. అమరుడు, సిపిఐ(ఎం.ఎల్) సీనియర్ నాయకులు కామ్రేడ్ రామన్నగౌడ్ సతీమణిగా ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొన్నదని, ఆకశంలో సగం, పోరులో సగం అన్నట్లు భర్తతో పాటు తనవంతుగా విప్లవోద్యమానికి చేదోడు వాదోడుగా కొనసాగిందని కొనియాడారు. ఈ సందర్భంగా ఆమే సేవలను కొనియాడుతూ తీవ్ర సంతాపాన్ని, ఆమే కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎందరికో ఆదర్శంగా నిలిచిన ఆమే చిత్రపటానికి పూలలతో విప్లవ నివాళులు అర్పించి, విప్లవ జోహార్లు తెలియజేశారు. నరేందర్, శ్రీదర్, సురేందర్, బిట్టు తధితరులు ఈపై కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల కొరకు పాటుపడుతా



తెలంగాణ కెరటం, ఆగస్టు 14, మందమర్రిమందమర్రి పట్టణ అధ్యక్షునిగా పాత బస్టాండ్ కి చెందిన వడ్లకొండ రంజిత్ గౌడ్ ని నియమిస్తూ ఐ ఎన్ టి యు సి వToచిర్యాల జిల్లా అధ్యక్షులు రాంశెట్టి నరేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. నిన్న మంగళవారం మందమర్రి మార్కెట్ సి ఈ ఆర్ క్లబ్ లో జరిగిన రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ .బి .జనక్ ప్రసాద్ సన్మానసభలో గౌరవనీయులైన జనక ప్రసాద్ చేతుల మీదగా నీయమకా పత్రం అందుకోవడమైనదిఐ ఎన్ టి యు సి పట్టణ అధ్యక్షుడు రంజిత్ గౌడ్ మాట్లాడుతు తనకు ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ ఐ ఎన్ టి యు సి జాతీయ కార్యదర్శి బి.జనక ప్రసాద్ , పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశి కృష్ణ కి, చెన్నూర్ శాసన సభ్యులు వివేక్ వెంకట స్వామి కి, మాజీ ఎమ్మెల్యే నల్లల ఓదెలు కి, ముఖ్యంగా మందమర్రి ఐ ఎన్ టి యు సి నాయకులు కాంపెల్లి సమ్మయ్య కి, దేవి భూమయ్య కి, పూలూరి లక్ష్మన్ కి , మంచిర్యాల జిల్లా ప్రెసిడెంట్ నరేందర్ కి, సోతుకు సుదర్శన్, నోముల ఉపేందర్, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియుజేస్తూ అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు పాటుపడుతానని అన్నారు.

# కాంగ్రెస్ నాయకులు ..ఇద్దరు కీలక వ్యక్తులతోనే నా.!

త

తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి ఆగస్టు 14:రామాయంపేట మున్సిపల్ మెదక్ నియోజకవర్గం లో ఉన్న కొంతమంది కాంగ్రెస్ రాజకీయ నాయకులు డైమనెటిక్ కింగ్, డాక్టర్. మైనంపల్లి రోహిత్ రావు ఎమ్మెల్యే ని అడ్డం పెట్టుకొని గ్రామాల్లో మాదే పెద్దతనం అంటూ మీకు పనులు చేపిస్తామంటూ కొంతమంది ఆడవాళ్ళ దగ్గర కొన్ని గ్రామాల్లో డబ్బులు తీసుకున్నట్లు తెలిసింది. వారి పేర్లతో సహా ఆధార్లతో సహా త్వరలోనే బయట పెట్టనున్న పార్టీలో ఉన్న కొంతమంది కార్యకర్తలు ముఖ్య నాయకులు ఇట్టి విషయాన్ని త్వరలోనే బయటపెడతామని వారు అనడం అలజడిగా మారింది. గతంలో కాకుండా ఇప్పుడు మాత్రం అసలు నాయకులు అంతర్మం అంతర్ విభేదాలతో కొట్టుమిట్టాడుకుంటున్నారు.గతంలో విజయశాంతిని, సైతం మోసం చేసిన దాఖలాలు మెండుగానే ఉన్నాయి, అంతేకాకుండా అండర్ గ్రౌండ్ లో పనిచేస్తామంటూ ఎమ్మెల్యే రెడ్డి వర్గానికి అండర్ గ్రౌండ్ లో సపోర్ట్ చేస్తూ పెద్ద ఎత్తున ఆమ్యాలు..ఆకుల రాజయ్య ఎంపీగా పోటీ చేసే సమయంలో అక్కడ కూడా ముడుపుల ముట్టగానే విజయశాంతి మోసానికి రంగం చేశారనీ తీవ్రంగా ఆరోపించారు.

# డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా పదవి బాధ్యతలు చేపట్టిన వెంకయ్య



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,14 : జగిత్యాల జిల్లా మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫుల్ అడిషనల్ చార్జీ (ఎఫ్ఏసి) ప్రిన్సిపాల్ గా కే.వెంకయ్య బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య కళాశాల కమీషనర్ ఐ.ఏ.ఎస్ ఏ.దేవసేన జారీ చేసిన ఉత్తర్వులతో పాటు రీజినల్ డైరెక్టర్లు డాక్టరు రాజేంద్ర సింగ్, డాక్టరు యాదగిరిల సూచనల మేరకు వేంకయ్య కళాశాల (ఎఫ్ఏసి) ప్రిన్సిపాల్ గా పదవీ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి కోసం కలిసి కట్టుగా పని చేద్దామని బోధన, బోధనేతర సిబ్బందికి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సీనియర్ చరిత్ర సహాయ ఆచార్యులు దేవన్న, కళాశాల అకడమిక్ కో-ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కామర్స్ శాఖ ఇంచార్జి మనోజ్ కుమార్, లెక్చరర్లు గట్టయ్య, అంజయ్య, బోధనేతర సిబ్బంది లక్ష్మి నారాయణ, బాబు, శ్రీనివాస్, లింగం తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 14:కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పుర్మ ఆగం రెడ్డి మాతృమూర్తి పుర్మ రాధమ్మ (93) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. ఈ సందర్భంగా బుధవారం రాధమ్మ దశదిన కర్మకు హాజరైన జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జి , మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రాధమ్మ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఆమె మృతిపట్ల దిగ్బంది వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఎస్ఐ ని కలిసిన చేర్యాల సోషల్ మీడియా బృందం



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 14:చేర్యాలకు నూతనంగా వచ్చిన ఎస్ఐ నీరేష్ ను చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు అందె నాని, పట్టణ కన్వీనర్ ఎండీ నవాజ్, మల్లిగారి ఆదిత్య, అనుముల రాజశేఖర్, గౌండ్ల శ్రీనివాస్ ఇమ్మడి రాజు, కాశెట్టి బాబు, వెంకటేష్, పరశురాములు, కుమార్, అజ్జు తదితరులు ఎస్ఐ నీరేష్ ను శాలువాతో ఘనంగా సన్మానించి మిఠాయి తినిపించారు.

# స్వతంత్ర దినోత్సవ పరేడ్ ను పరిశీలించిన ఎస్పి: శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ .



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి.స్వాతంత్ర దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని నారాయణపేట జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు స్వతంత్ర దినోత్సవ పరేడ్ ప్రాక్టీస్ ను లిజిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ లి పరిశీలించారు. పరేడ్ బాగా చేయాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. వేడుకలకు వచ్చే ప్రజలకు, జిల్లా అధికారులకు, విద్యార్థులకు ఎలాంటి ఇబంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఈ సందర్భంగా ఎస్పీ ఆదేశించారు. స్వతంత్ర దినోత్సవ వేడుకల పరేడ్ పర్యవేక్షణ అధికారి అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్ ఆధ్వరంలో పరేడ్ కమాండర్ గా జిల్లా రిజర్వు ఇన్స్పెక్టర్ ఆర్ ఐ నరసింహ వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బిసిఐ. రామ్ లాల్, జిల్లా ఆర్మడ్ రిజర్వు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విమోచన కోసం పోరాడిన పిట్లం స్వాతంత్ర్య సమరయోధులు



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి ఆగస్టు 14 తెలంగాణ ప్రాంతం విమోచన కోసం నిజం పాలకుల రజాకర్లతో పిటlo మండల కేంద్రానికి చెందిన ఆరుగురు స్వాతంత్ర సమరయోధులు పోరాడినట్లు వారి వారసులు తెలిపారు. పిట్లం మండల కేంద్రానికి చెందిన ఉప్పు లక్ష్మయ్య, నీల కంటి నారాయణ, నీల కంటి లక్ష్మయ్య, కొండ నారాయణ ,గంగ నాగయ్య, కుమ్మరి లక్ష్మారెడ్డి స్వాతంత్ర్య సమరయోధులు వారసులు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం రజాకర్లపై మా తల్లిదండ్రులు పోరాడినారని వారి వారసులు తెలిపారు. స్వాతంత్ర సమరయోధులువారి జ్ఞాపకార్థం పిట్లం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో జాతి పీత మహాత్మ గాంధీ విగ్రహము ఏర్పాటు చేసి శిలాఫలకంపై వారి పేర్లు చెక్కించినారని వారి వారసులు తెలిపారు. స్వాతంత్రం కోసం మా తల్లిదండ్రులు 9 నెలలు జైలు శిక్ష అనుభవించారని వారి వారసులు తెలిపారు. ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చింది కానీ తెలంగాణ ప్రాంతంలో నిజాం నిరంకుశ పాలన కొనసాగిందని, రజాకర్ల దౌర్జన్యాలకు జైలు పాలయ్యారని వారి వారసులు తెలిపారు. బాన్సువాడ మండల కేంద్రంలోని తాసిల్దార్ ఆఫీస్ ఎదురుగా శీలాపకంపై వారి పేర్లు చెక్కించినారని వారసులు పేర్కొన్నారు. స్వాతంత్ర సమరయోధులు గుర్తింపుగా భారత రాష్ట్రపతి కేంద్రం మీదుగా తామ్రపత్రలు అందుకున్నారని, వారి వారసులు తెలిపారు. ఇప్పటికీ తామ్రపత్రాలు మా ఇంటిలో ఉన్నాయని వాటిని చూసినప్పుడల్లా వారు గుర్తుకు వస్తారని వారసులు పేర్కొన్నారు. ప్రధాన కూలీలలో ఉన్న గాంధీ విగ్రహానికి పంద్రాగస్టు నాడు మరియు గాంధీ జయంతి నాడు రిపబ్లిక్ డే నాడు వారసులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని వారసులు ఎగురవేస్తున్నారని వారసులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరుగురు స్వాతంత్ర సమరయోధులను అందించిన ఘనత పిట్లం మండల కేంద్రానికి దక్కిందని వారసులు ఆవేదనతో వెలిబుచ్చారు. 1969 సంవత్సరంలో భారత దేశ మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ నిజామాబాదుకు వచ్చినప్పుడు పిట్లం కు చెందిన ఆరుగురు స్వాతంత్ర సమరయోధులను చూసి కొనియాడారు. పిట్లం గ్రామం భారతదేశంలోనె గొప్ప గ్రామమని అని కొనియాడరని మా తల్లిదండ్రులు తెలిపినారని వారి వారసులు తెలిపారు. జాతీయ పండుగ రోజు జాతీయ జెండాను ఎగరవేస్తాం:స్వాతంత్రం కోసం పోరాటం చేసిన స్వాతంత్ర సమరయోధుని వారసునిగా గర్వపడుతున్నాం. పిట్లంలో నిర్మించిన గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండాను ఎగరవేస్తూ మా నాన్న చేసిన త్యాగాలను స్మరించుకుంటాం. ఉప్పు చంద్రశేఖర్ స్వాతంత్ర సమరయోధుడు ఉప్పు లక్ష్మయ్య కుమారుడు.

# నూతన చట్టాలపై మహిళలకు పెద్దపీట వేయడం జరిగింది

**-రాజగోపాల్ పేట్ సబ్ ఇన్స్పెక్టర్ మొహమ్మద్ ఆసిఫ్**




తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి రాజగోపాలపేట జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణ, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవగాహనలి అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియా ఉపయోగించాలి చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలిరాజగోపాల్ పేట ఎస్ఐ అసిఫ్ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు తెలిసి తెలియని వయసులో ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దని తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. పెద్దలను గురువులను గౌరవించాలని సూచించారు. ఇష్టపడి చదివే వారు తప్పకుండా ప్రయోజకులు అవుతారని జీవితంలో మంచిగా స్థిరపడతారని తెలిపారు. తాత్కాలిక ఆనందం గురించి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. క్లాస్ రూమ్ లలో అందరితో కలిసి ఉండాలని ఏదైనా సమస్య ఉంటే వెంటనే సంబంధిత క్లాస్ టీచర్కు లేదా హెడ్మాస్టర్ కు తెలియపరచాలి. లేకపోతే పోలీసులకు కానీ షీ టీమ్స్ ను కానీ సంప్రదించాలని సూచించారు. ఎవరైనా కావాలని వ్యక్తులు చేష్టలు చేసిన అవమానకరంగా మాట్లాడిన వెంటనే డయల్ 100 కు ఫోన్ చేయాలని ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఫోన్ చేసిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. పిల్లలు మహిళలు మౌనం వేడి ముందుకు సాగాలని తెలిపారు. మగవారితో ఏ సమస్య ఉన్నా వెంటనే తెలుపాలని అది మనసులో ఉంచుకొని మనోవేదనకు గురికావద్దని సూచించారు. సమస్యను చెప్తూనే మనసు కుదుటపడుతుందని అధికారులకు కూడా సమస్యను పరిష్కరించే మార్గాలు దొరుకుతాయని తెలిపారు. క్రమశిక్షణ, ఉన్నతనమైన లక్షణాలు జీవితంపై ఒక గోల్ తో ముందుకు సాగాలని సూచించారు. షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ కనకయ్య, అధ్యాపకులు, సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ. మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఉపన్యాస పోటీల్లో ద్వితీయ స్థానంలో ఎంపికైన బ్లూ భేల్స్ హై స్కూల్ విద్యార్థిని మాలే హ మహేత

తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి ఆగస్టు 14 స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్రపతి నిలయంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీల్లో పిట్లం మండల కేంద్రంలోని బ్లూ బెల్స్ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని మలేహ మహెక్ జూనియర్ రెడ్ క్రాస్ కామారెడ్డి తరఫున పాల్గొని ద్వితీయ స్థానంలో ఎంపికైంది. భారతదేశంలోని ఎన్నో వందల స్కూల్స్ పాల్గొన్న ఈ పోటీల్లో బ్లూ బెల్స్ విద్యార్థినికి ద్వితీయ బహుమతి రావడం హర్షించదగ్గ విషయం. గురువారం నాడుజరగబోయే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో బహుమతి అందుకోబోతున్న విద్యార్థిని మలేహ మహేక్ ను పాఠశాల ప్రిన్సిపల్ సంజీవరెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## స్మశాన వాటికను. కబ్జా చేస్తున్నాం అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు ఇది సరైనది కాదు: పుస్కూరి పవన్ రావు.



తెలంగాణ కెరటం, ఆగస్టు 14, మందమర్రి ఊరు మందమర్రిలో పుష్కూరి పవన్ రావు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మందమర్రి పరిసర ప్రాంతమైన 129/2 సర్వేనెంబర్ లో గల భూమి ని యాపిల్ బస్టాండ్ ప్రాంత ప్రజలకు సంబంధించి స్మశాన వాటికను కబ్జా చేస్తున్నామని మాపై స్థానిక పెద్దలు మనుషులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు ఇది సరైనది కాదు.ఆ భూమి మా తాతల నుండి వచ్చిన ఆస్తి సర్వే నంబర్ 129/2, లో 46.1000ల భూమి కలదు. గతంలో మా భూమిలో సింగరేణి సంబంధిత భూమి పోగా కొంత భూమిలో మందమర్రి, యాపల్, సంబంధిత ప్రాంత ప్రజలు మా భూమిలోనే స్మశాన వాటికను దాదాపు రెండు నుంచి మూడు ఎకరాల పరిధిలో ఉపయోగించుకుంటున్నారు. మేము ఆ స్థలంలో స్మారక కట్టడాలను కూల్చివేతకు ప్రయత్నించలేదు మాకు సంబంధిత మా సర్వే నెంబర్లలోని భూమిని చదును చేస్తుండగా కొందరు రాజకీయ నాయకులు కావలుసుకొని స్మశాన వాటిక కబ్జా చేస్తున్నారని మా పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. మేము స్వచ్ఛందంగా స్మశాన వాటికకు ఇచ్చిన భూమి. అవసరమైతే ఇంకొంచెం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాము, స్మశాన వాటికకు అవసరమైతే అభివృద్ధి పనులు కూడా ఏమైనా ఉంటే మేము చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. స్మశాన వాటిక సంబంధించిన భూమిని వదిలేసే మా భూమిని మేము తీసుకుంటున్నాం. దీనికి సంబంధించిన రెవెన్యూ అధికారులు, మున్సిపల్ పోలీసు అధికారులు సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## పరిగిలో మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ఇంటిదగ్గర 78వ స్వతంత్ర దినోత్సవం



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 15గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పరిగి మాజీ శాసనసభ్యులు శ్రీ కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో పరిగిలోని మాజీ శాసన సభ్యులు నివాసంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం 10:30 నిమిషములకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు కావున ఈ యొక్క కార్యక్రమానికి కార్యకర్తలు నాయకులు పాల్గొనాలని కోరుకుంటున్నాం...

## పారిశుధ్య పనులు చేపట్టాలి..

**- డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి**




తెలంగాణ కెరటం, ఆగస్ట్ 14కౌటాల : గిరిజన గ్రామాల్లో పాలిశుధ్య పనులు వేగ వంతంగా చేయాలని ఐటిడిఏ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి అన్నారు. బుధవారం మండంలోని మొగడ ధగడ్, విద్దండి, గురుడుపేట గ్రామాలను ఆమె ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ప్రజల ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసు కున్నారు. జ్వరాల బారిన పడిన వారి వివరాలను తెలుసుకుని వారికి వెంటనే మెరుగైన వైద్యం అందేల చూస్తామన్నారు. మొగడధగడ్ గ్రామంలో డ్రైనేజీల్లో చెత్త, మురికి చేరి ఉండడంతో వెంటనే కాలువను శుభ్రం చేయించాలని కార్యదర్శికి సూచించారు. గ్రామాల్లో క్రమం తప్పకుండా పారిశుధ్య పనులు చేయాలని, క్లోరినేషన్ పనులు తప్పకుండా చేయాలని, అంతే కాకుండా ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి తగు చర్యలు తీసుకునే విదంగా చూడాలన్నారు. గురుడుపేట గ్రామంలో పంచాయతి కార్యాలయానికి తాళం వేసి ఉండడంతో కార్యదర్శి విధులకు రాలేద అనే వివరాలను తెలుసుకున్నారు. వర్షపు నీరు నిలువ ఉండ కుండా చూడాలని, దోమలు దరి చేరకుండా చూసుకో వాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదన్నారు. ఎలాంటి సమస్యలు ఎదురైన వాటిని ఎదురుకుని ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. డిడి వెంట ఎస్సీఆర్పీ మడావి పోచాని, ఫీల్డ్ అసిస్టెంట్ పెందోర్ బాబురావు, కారొబారి మడావి గణపతి లు ఉన్నారు...

## డాక్టర్లు సమన్వయంతో పని చేయాలి.

**-ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు రోగులకు పరీక్షకు జరగాలి.**

**-రోగులకు టెస్టులు త్వరగా చేసి, టెస్టుల ఫలితాన్ని త్వరగా అందించాలి.**

**-రోగులకు సీజనల్ వ్యాధుల టెస్టులు త్వరగా చేయడం ద్వారా వ్యాధులను ముందే గుర్తించవచ్చు.**

**-సరిపడ మందులు, టెస్టింగ్ కిట్స్ అందుబాటులో ఉండాలి.**

**-రోగుల సమాచారం పక్కాగా రికార్డు చేయాలి.**

**-బ్లడ్ బ్యాంకులో సేవలు కొనసాగుతున్నాయా.**

**-ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఉన్న వైద్యులు నుంచి జిల్లా ఆస్పత్రి లో ఉన్న వైద్యుల వరకు సమన్వయంతో పని చేయాలి.**

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రెడ్డి.**





తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి ఆగస్టు 14: మెదక్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, జిల్లా వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఆస్పత్రిలో రోగుల తో మాట్లాడారు ఎక్కడ నుంచి వచ్చారు?ఎన్ని రోజులు నుంచి హాస్పిటల్ లో ఉంటున్నారు? ఏం జబ్బు వచ్చింది ?ఏం మందులు వాడుతున్నారు? ఇంక ఎన్ని రోజులు వైద్యులు ఉండమంటున్నారు. అంటూ ప్రతి రోగి దగ్గరికి వెళ్లి పలకరించారు. వైద్య సేవలు ఎలా అందుతున్నావి,హాస్పిటల్లో ఏదైనా సమస్యగా ఉందా? అంటూ అన్ని వార్డులో ఉన్న రోగులను వివరాల అడిగి తెలుసుకున్నారు. మెడికల్ స్టోర్ రూమును పరిశీలించి సిబ్బందిని మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యాధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ హాస్పిటల్లో వైద్యులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న రోగుల సమాచారం హాస్పిటల్లో ఉండాలన్నారు.గ్రామం నుంచి వచ్చిన వ్యక్తికి త్వరగా పరీక్షలు చేయడం ద్వారా, పరీక్షల ఫలితాలను త్వరగా అందించడం ద్వారా ఆ గ్రామంలో మరొక వ్యక్తికి ఆ వ్యాధి రాకుండా చర్యలు తీసుకొని వెంటనే అవగాహన కార్యక్రమం తోపాటు వైద్య సిబ్బంది కూడా అందుబాటులో ఉండేలా సమన్వయంతో పని చేయాలన్నారు. అంటూ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని వైరల్ ఫీవర్, డెంగు, మలేరియా లాంటివి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గురుకుల పాఠశాలలో కళాశాలలో సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఆస్పత్రిలో ల్యాబ్లు 24 గంటలు పని చేయాలన్నారు. త్వరగా రోగులకు ఫలితాలు అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల పరీక్షల ఫలితాలు త్వరగా అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల పరీక్షలు ఆలస్యం చేయడం ద్వారా ఆ ప్రాంతంలో వ్యాధి అధికంగా సంక్రమించే ప్రమాదం ఉందన్నారు. పరీక్షల కిట్స్ అన్ని అందుబాటులో ఉండాలని ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తేవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డియంహెచ్ ఓ శ్రీరామ్, ఆస్పత్రి సూపరిండెంట్ శివదయాళ్ వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఎగరవేసిన బిజెపి నాయకులు సురభి నవీన్




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,14 : భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు 'హర్ ఘర్ తిరంగా అభియాన్' కార్యక్రమంలో భాగంగా బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ కోరుట్ల పట్టణంలోని తన నివాసంలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఆయనతో పాటు స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## - స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ముస్తాబైనా ఇందిరా గాంధీ స్టేడియం



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14: నేడు జరిగే స్వతంత్ర దినోత్సవ వేడుకలకు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇంద్ర గాంధీ స్టేడియంను ముస్తాబు చేశారు. స్టాళ్లు ఏర్పాటు చేయడానికి ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేశారు. పరేడ్ కోసం మైదానం సిద్ధమైంది. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేస్తూ ఏర్పాటు చేసిన శకటాలు తిరగడానికి ప్రత్యేకమైన దారులను, అధికారులు, పాత్రికేయులు కూర్చోవడానికి సిట్టింగ్ ఏర్పాట్లు పూర్తి చేశారు.

## విద్యార్థులకు మార్చ్ ఫాస్ట్ సామాగ్రి పంపిణీ చేసిన పిట్లం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు: శివ కుమార్




తెలంగాణ క్రెటా పిట్లం ప్రతినిధి ఆగస్టు 14 కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు మార్చి ఫాస్ట్ సామాగ్రిని పంపిణీ చేసినట్లు పిట్లం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివకుమార్ తెలిపారు. ప్రతి సంవత్సరం స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు మార్చ్ ఫాస్ట్ సామాగ్రిని పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పిట్లం మండల ఎంఈఓ దేవి సింగ్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు మార్చ్ ఫాస్ట్ సామాగ్రి పంపిణీ చేయడం గొప్ప విషయం అని ఆయన అన్నారు. మార్చ్ ఫాస్ట్ సామగ్రి పంపిణీ అనంతరం ఎం ఈ ఓ దేవి సింగ్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శివకుమార్ ను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షకీల్, జియా, ఇమ్రాన్, ఉపాధ్యాయులు సంతోశ్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉన్నాం.






తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 14):జిల్లాలో సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, చికెన్ గున్యా ప్రబలకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నాం అనినాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి జిల్లాల కలెక్టర్లతో ఆరోగ్యం – సీజనల్ వ్యాధులు– సంసిద్ధత, హాస్టల్స్ , రెసిడెన్షియల్ స్కూల్స్ పరిస్థితులు,స్వచ్ఛదనం – పచ్చదనం పురోగతి లపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశ నిర్వహించారు. నాగర్ కర్నూల్ నుంచి ఆయా శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛదానం – పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వర్తించిన జిల్లాల కలెక్టర్లు, అధికారులను ఆమె అభినందించారు.జిల్లాలో సీజన్ వ్యాధుల పట్ల జిల్లాలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల్లో పారిశుధ్యం ముఖ్యమని, కిచెన్, టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉండాలని, నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, డెంగీ, మలేరియా, అతిసారా వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. పీహెచ్‌సీ డాక్టర్లు, ఆశా, ఎఎన్ఎం, సిబ్బంది క్షేత్రస్థాయిలో క్రియాశీలకంగా ఉండాలని, ఆరోగ్య కేంద్రాల్లో మందులు అందుబాటులో ఉండాలన్నారు. జిల్లాల కలెక్టర్లు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులను తనిఖీ చేసి వసతులను మెరుగుపరచాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వర్తించామని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రులు, స్కూళు, రెసిడెన్షియల్ పాఠశాలలను అదనపు కలెక్టర్ తో కలిసి రోజు పర్యవేక్షణ చేస్తున్నామని, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించేందుకు తగిన ఆదేశాలు జారీ చేశామన్నారు.జిల్లాలో స్వచ్ఛదనం పచ్చదనం ద్వారా మొక్కలు పెంపకంతో పాటు ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తూ ప్రభుత్వ ఆదేశాలు, సూచించిన విధంగా జిల్లాలో అన్ని రకాల చర్యలు తీసుకుంటామని వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టర్ బాదావత్ సంతోష్ వివరించారు. పేద విద్యార్థుల కోసం ఏర్పాటైన రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో, అధికారులు పూర్తిగా ద్రుష్టి సారించాము,విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా అధికారులతో రోజు సమీక్షణమని తెలిపినారు.విద్యశాఖ అధికారులు గురుకుల హాస్టళ్లను బాధ్యతగా సందర్శించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని ఆదేశించామన్నారు. అన్ని గురుకులాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు స్థానిక నిధులతో ప్లాంటేషన్ పనులను పూర్తిచేయాలని ఆదేశించినట్లు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, కి జిల్లా కలెక్టర్ వివరించినారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి జిల్లా స్థాయి అధికారి హాస్టల్, పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలను విధిగా తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి పాఠశాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలని ముఖ్యంగా దోమలు రాకుండా జాగ్రత్తలు చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలకు రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల కలిగించే బియ్యాన్ని నాణ్యత ప్రమాణాలు పెంచి నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేసేలా సివిల్ సప్లై అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని అదనపు కలెక్టర్ కు సూచించారు. ప్రతి ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులను తనిఖీ చేసి సీజన్లో వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ మెరుగైన చికిత్సను అందించేలా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు.. అంటూ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని వైరల్ ఫీవర్, డెంగు, మలేరియా లాంటివి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గురుకుల పాఠశాలలో కళాశాలలో సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు.. సీజనల్ వ్యాధుల పరీక్షల ఫలితాలు త్వరగా అందించాలన్నారు. నాగర్ కర్నూల్ నుండి వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ సీతారామారావు, జిల్లా అడివిశాఖ అధికారి రోహిత్ గోపిడి, డిఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించ రాదని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్.



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. . బుధవారం దామరగిద్ద ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధి హామీ కార్యాలయసిబ్బందితో మాట్లాడుతూ ఉపాధి హామీ పనులలో అలసత్వం ప్రదర్శించరాదని పనులు ప్రణాళిక బద్ధంగా చేయాలన్నారు. మొక్కలు నాటడం నర్సరీల నిర్వహణ తదితరు అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి వర్షపు నీటి సంరక్షణ కొరకు తీసుకుంటున్న చర్యలను గురించి పరిశీలించారు. పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని ఎంపీడీవో, ఏపీవో, పంచాయతీ కార్యదర్శి, హెడ్మాస్టర్లకు సూచించారు. అంతకుముందు అదనపు కలెక్టర్ దామరగిద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. డెంగ్యూ/వైరల్/మలేరియా లాంటి జ్వరాల కేసుల గురించి ఆరా తీశారు. జ్వర ప్రభావిత ప్రాంతాలపై దృష్టి సారించి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు.అలాగే ఔషధాల లభ్యత , ర్యాపిడ్ టెస్ట్ కిట్‌లు,బ్లడ్ బ్యాంక్/ప్లేట్‌లెట్ కాంపోనెంట్ యాక్సెస్ ఇన్‌కేన్ ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ గారిమా నరుల తదితరులు పాల్గొన్నారు.



## జిసిజిటిఏ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి సన్మానం




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,014 : జగిత్యాల జిల్లా మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కే.వేంకయ్య ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర జిసిజిటిఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సురేందర్ రెడ్డి, కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎఫ్ఏసి ప్రిన్సిపాల్ గా బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ముత్యంరెడ్డిలను కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. కళాశాలను అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించేటట్లు చూడాలని సురేందర్ రెడ్డి ఈ సందర్భంగా కళాశాల సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సహాయ ఆచార్యులు దేవన్న, రాజేందర్ లతో పాటు మనోజ్ కుమార్, గట్టయ్య, అంజయ్య, శ్రీకాంత్, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి.

**–జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి ఆగస్టు 14: మెదక్ పోలీసు పరేడ్ గ్రౌండ్స్ లో గురువారం ఉదయం 9:00 గంటలకు 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు జిల్లా ప్రజలు,మీడియా ప్రధులు,రాజకీయ నాయకులు,మహిళలు,యువకులు,యువజన సంఘం నాయకులు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొని పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుదవారం **ఒక** ప్రకటనలో తెలిపారు.

# అవాంఛనీయ సంఘటనల నిర్మూలనకు బాంబ్ స్క్వాడ్ ద్వారా తనిఖీ.

-జిల్లా ఎస్.పి ఉదయ్ కుమార్ రెడ్డి.





తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 14: మెదక్ జిల్లా ఎస్.పి ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం జిల్లా సాయుధ దళ డిఎస్పీ రంగ నాయక్ ఆద్వర్యంలో మెదక్ జిల్లా పోలీస్ బాంబు డిటెక్షన్ డిఫ్యూజ్ లేదా డిస్పోజల్ స్క్వాడ్ వారు స్పెషల్ డే అయిన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మెదక్ పట్టణ పరిసరాలను చెక్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి, అందులో భాగంగా స్పెషల్ డే అయిన 15 ఆగస్ట్ 2024 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నేడు మెదక్ జిల్లాలో జన సాంద్రత అధికంగా ఉన్న రద్దీ ప్రదేశాలైన బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, గవర్నమెంట్ ఆఫీసులు సినిమా థియేటర్లలో తనిఖీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ తనిఖీల ద్వారా సంఘవిద్రోహశక్తుల విధ్వంస కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయొచ్చని ప్రజల్లో పోలీసుల పట్ల భద్రత భావం పెంపొందించడంలో ఎంతగానో ఉపయోగపడుతుందని తద్వారా ప్రజలు ఎటువంటి భయాందోళనలు లేకుండా, ప్రశాంతమైన వాతావరణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకోవాలని చెపుతూ, ప్రజలందరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్లు హెడ్ కానిస్టేబుల్ షాహెద్ అలీ, కానిస్టేబులు నర్సిములు,సిద్ధిరాములు,దుర్గాప్రసాద్,రాజేష్ పోలీస్ డాగ్, సింబ.లు పాల్గొన్నారు.

# డ్రగ్స్ టెస్ట్ కిట్స్ అందజేసిన జిల్లా ఎస్పీ: శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. ఈరోజు ఉదయం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపిఎస్ జిల్లా పోలీస్ అధికారులకు డ్రగ్స్ టెస్ట్ కిట్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత మాదక ద్రవ్యలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తు కోసం బాటలు వేయాలని ఎస్పీ తెలిపారు. మాదకద్రవ్యాలు, డ్రగ్స్ పై యువతకు, విద్యార్థులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని తెలిపారు. యువత చెడు అలవాటులకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్ వైపు ముందుకు సాగాలన్నారు. సమాజంలో ప్రభుత్వం నిషేధించిన కొన్ని రకాల మాదకద్రవ్యాలను సమూలంగా నిర్మూలించడంలో యువత పోలీసులకు సహకరించాలని కోరారు. యువకులు మాదకద్రవ్యాలకు అలవాటు పడి, క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారుతుందని మరియు నేరా ప్రవృత్తి పైపు దారితీస్తుందని ఈ విషయం ప్రతి ఒక్కరు గమనించాలని ఎస్పీ పేర్కొన్నారు.

ఇప్పటినుండి జిల్లాలో మాదాకద్రవ్యాలు సేవిస్తే డ్రగ్స్ టెస్ట్ కిట్స్ ద్వారా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని టేస్టుల్లో పాజిటివ్ వస్తే అట్టి వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఎస్పి ఎన్ లింగయ్య, సిఐ లు శివశంకర్, చంద్ర శేఖర్, రాజేందర్ రెడ్డి, ఎస్సై లు బాల వెంకటరమణ, సునిత తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ కు జాతీయ జెండా అందజేత

-పోస్టల్ అధికారి చంద్రమోహన్



హుస్నాబాద్, ఆగస్టు 14 (తెలంగాణ కెరటం ప్రతినిధి) 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ కు, కరీంనగర్ పోస్టల్ అధికారి పి. చంద్రమోహన్ జాతీయ జెండాను అందించి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ను, కరీంనగర్ సౌత్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ పి. చంద్రమోహన్, సంబంధిత అధికారులు, సిబ్బందితో కలిశారు. జాతీయ పతాకం తోపాటు, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ వ్రాసిన ఉత్తరాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ కు పోస్టల్ ఇన్స్పెక్టర్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, జాతీయ పతాకాన్ని ప్రజల చెంతకు చేర్చేందుకు పోస్టల్ శాఖ కృషి చేస్తోందని అన్నారు. అన్ని పోస్ట్ ఆఫీసుల్లో కేవలం రూ. 25 లకే జాతీయ పతాకాన్ని అందుబాటులోకి తెచ్చామని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సబ్ పోస్ట్ మాస్టర్ పి. అంజయ్య, పోస్టల్ అసిస్టెంట్ వి. విద్యాసాగర్, పోస్టల్ సిబ్బంది హరీష్, శిరీషా, కుమారస్వామి వరుణ్, సుధాకర్, తిరుపతి, సాయి, పబ్బ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# స్వతంత్ర దినోత్సవ పరేడ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్.పి ఉదయ్ కుమార్ రెడ్డి.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 14: స్వాతంత్ర దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని జిల్లా పోలీస్ ప్రాదాన కార్యాలయ పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు స్వతంత్ర దినోత్సవ పరేడ్ ప్రాక్టీస్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా ఎస్.పి ఉదయ్ కుమార్ రెడ్డి పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేసినారు. వేడుకలకు వచ్చే పౌరులకు ఎలాంటి అవసరం కలగకుండా చేయాలని అధికారులను ఆదేశించారు. స్వతంత్ర దినోత్సవ వేడుకల పరేడ్ కమాండర్ గా జిల్లా ఆర్మ్డ్ ఆర్.ఐ శైలేందర్వ్యవహరించనున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్, జిల్లా ఆర్మ్డ్ డిఎస్పీ రంగ నాయక్, మెదక్ ఆర్డీఓరమాదేవి,మెదక్ డిఎస్పీ. ప్రసన్న కుమార్ ,మెదక్ తాసిల్దార్ శ్రీనివాస్ మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి ,మెదక్ పట్టణ సిఐ నాగరాజు ,పరేడ్ సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించాలి.

-అదనపు కలెక్టర్ కే. సీతారామారావు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 14):పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని, నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు అన్నారు. బుధవారం అచ్చంపేట ప్రభుత్వాసుపత్రి, ఉప్పునుంతల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడుతూ వైద్య సేవల గురించి ఆరా తీశారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు జరిగేలా ఏఎన్ఎమ్ లు, ఆశా కార్యకర్తలు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఆసుపత్రికి అవసరం అయ్యే మందులు, తదితర వాటిపై చర్చించారు.

# మహిళా దౌర్జన్యం తై బజార్ సిబ్బంది పై దాడి



దుబ్బాక:ఆగస్టు 14,(తెలంగాణ కెరటం) సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో తై బజార్ వసూలుకు వెళ్లిన నిర్వాహకుడి పై మార్వాడి మహిళ దౌర్జన్యానికి పాల్పడింది.తై బజార్ చెల్లించాలని నిర్వాహకులు కోరడంతో ఆగ్రహంతో ఊగిపోయిన మహిళ తై బజార్ నిర్వాహకులపై దాడి చేసింది. అలా చేయడం తప్పని వారిస్తున్న వారిపై సైతం తిట్ల దండకాన్ని మొదలుపెట్టింది. ఇది చూసిన కొందరు మార్వాడి దుకాణ యజమానులు చేస్తున్న తీరుకు నిదర్శనం అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తై బజార్ వసూలు చేసే చిన్నపాటి సిబ్బందిపై మార్వాడి దుకాణ యజమానులు దాడికి పాల్పడడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తై బజార్ నిర్వాహకులు డిమాండ్ చేశారు.సదురు మహిళపై బాధితుడు రమేష్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తానని వెల్లడించారు.

# కౌటాల వైద్యాధికారిగా సుంకన్న...

-వైద్యాదికారిగా భాద్యతలు తీసుకున్న డాక్టర్ సుంకన్న



తెలంగాణ కెరటం ఆగస్ట్ 14 కౌటాల : మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిగా సుంకన్న బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. గత కొన్ని నెలలుగా కౌటాల పిహెచ్సిలో వైద్యాధికారి లేక రోగులకు కనీస వైద్యం కూడా అందడం లేదు. ఇటీవల పత్రికల్లో వచ్చిన కథనాలకు ఉన్నతాదికారులు చొరవ తీసుకుని లింగపూర్లో వైద్యాధికారిగా ఉన్న సుంకన్నను కౌటాల పిహెచ్సికి బదిలీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కౌటాల, పరిసర ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు తాను ఎల్లవేలల అందుబాటులో ఉంటానన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,14 : కోరుట్ల పట్టణానికి చెందిన చెందిన 41 మంది లబ్ధిదారులకు సుమారు 5,36,400 (ఐదు లక్షల ముప్పై ఆరువేల నాలుగు వందల) రూపాయల విలువ గల చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బుధవారం లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఫహీం, భాస్కర్ రెడ్డి, మోహన్ రెడ్డి, అన్వర్, అతీక్, అమెర్, చిత్తారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,14 : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఎటువంటి ఇబ్బందులకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించే విధంగా తగు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. బుధవారం రోజున కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై జిల్లా స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులందరూ సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఉదయం 09 గంటలకు కలెక్టరేట్ లో పతాకావిష్కరణ జరుగుతుందని, అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ముఖ్య అతిథి జెండా ఎగురవేస్తారని పేర్కొన్నారు. పరేడ్ గ్రౌండ్ లో అంబులెన్స్, మెడికల్ ఆఫీసర్లు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి అవసరమైన ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ తో అందుబాటులో ఉండాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. ముఖ్య అతిథిచే ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై ప్రగతి నివేదిక సందేశం ఉన్నందున విద్యుత్ కు ఎటువంటి అంతరాయం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని విద్యుత్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులకు, అధికారులకు సీట్లు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు గ్రౌండ్ లో ఎండలో డ్యాన్స్ చేస్తున్నందున వారికి ప్రియారిటి ఇచ్చి రిఫ్రెష్ మెంట్, మంచి నీరు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలైన మహాలక్ష్మి, గృహలక్ష్మీ, ఆరోగ్య శ్రీ, రుణమాఫీ, రైతు భీమా, ఆయిల్ ఫామ్ లకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు పి.రాంబాబు, గౌతమ్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ హన్మంతరావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలి,

-ప్రభుత్వ ఆసుపత్రిలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.

-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 14): ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం పౌష్టికాహారం అందించాలని, వంట గదుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వంట నిర్వాహకులను ఆదేశించారు.బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మైనార్టీ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మైనార్టీ గురుకుల పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని వంటగది పరిసరాలను, కూరగాయలు, నిత్యవసర సరుకులు, నిల్వ ఉన్న బియ్యం నాణ్యతలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. బియ్యం లో పురుగులు ఉంటే ఎలా శుభ్రం చేస్తారని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న భోజనం పట్ల నిర్లక్ష్యం చేయరాదని నిర్వాహకులకు సూచించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని మధ్యాహ్న భోజనాన్ని ఉపాధ్యాయులు పరిశీలించి విద్యార్థులకు అందించాలని సూచించారు. పాఠశాలలో ఉన్న బియ్యం నిల్వలను కలెక్టర్ పరిశీలించారు.బియ్యాన్ని పూర్తిగా పరిశీలించి వండుతున్నారా అని వంట ఏజెన్సీ నిర్వాహకులతో అడిగి తెలుసుకున్నారు. ఒకవేళ సరఫరా చేసిన బియ్యంలో పురుగులు ఉంటే ఉన్న బియ్యాన్ని వెనక్కి పంపి వెంటనే కొత్త బియ్యాన్ని తెప్పించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు.తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. వసతులు ఎలా ఉన్నాయి? అన్ని సబ్జెక్టులను ఉపాద్యాయులు ఉన్నారా? భోజనం ఎలా ఉంటుంది మెనూ తెలుసా మీకు, గుడ్లు, మాసం ఎప్పుడెప్పుడు పెడతారు తదితర విషయాలను విద్యార్థుల వద్ద కూపి లాగారు. వసతులు బాగున్నాయి, భోజనం సైతం బాగుంది అని విద్యార్థులు సమాధానం చెప్పారు. పదో తరగతిలో పదికి పది మార్కులు సాధించాలనే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు.అనంతరం నాగర్ కర్నూల్ ప్రభుత్వ జర్నల్ ఆస్పత్రి, పాలెం ఆసుపత్రిని కలెక్టర్ పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. డెంగు మలేరియా వంటి రోగాలతో వచ్చే ప్రజలకు ఎలాంటి వైద్యం అందిస్తున్నారు.ఆసుపత్రిలో పూర్తిస్థాయి మందులు అందుబాటులో ఉన్నాయా అని కలెక్టర్ వైద్యులతో ఆరా తీశారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను .. మందుల నిలువ గది, రోగుల ఇన్ పేషంట్ వార్డు , ఆపరేషన్ థియేటర్, ల్యాబ్ తదితర విభగాలను తనిఖీ చేశారు. ఆసుపత్రి ఆవరణ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని వైద్యాధికారికి సూచించారు. ఆరోగ్య కేంద్రంలో కాన్పులు ఎక్కువగా జరిగేటట్లు చూడాలని, వర్షాకాలం సీజనల్ వ్యాధులు అధికంగా వ్యాపించే కాలం కాబట్టి వైద్యులు వైద్య సిబ్బంది ఎప్పుడూ అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని సూచించారు.

ప్రజలు రోగాల బారిన పడకుండా ముందస్తుగా వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వాసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు కలెక్టర్ సూచించారు.కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్.





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 14): నాగర్ కర్నూల్ లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో గురువారం జరగనున్న స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం పరిశీలించారు. సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలకు, మీడియాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సీట్ల కేటాయింపుతోపాటు వేడుకలను తిలకించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జెండా ఆవిష్కరణతోపాటు ముఖ్యఅతిథి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించే ఏర్పాట్లను పరిశీలించి, చర్చించారు. శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటుకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు సాయంత్రంలోగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

78వ భారత స్వాతంత్ర్య దినోత్సవము, పోలీస్ పరేడ్ మైదానం లో వేడుకలు,

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవవందనం స్వీకరించనున్న, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు.నాగర్ కర్నూల్

జిల్లా వ్యాప్తంగా 78 వ స్వాతంత్ర్య దినోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు అందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసామని జిల్లా కలెక్టర్ బాదావాత్ సంతోష్ తెలిపారు. ఈనెల 15న స్వాతంత్ర దినోత్సవ సంబరాలను పోలీస్ పరేడ్ మైదానం, పతాక ఆవిష్కరణ మరియు వందన స్వీకార కార్యక్రమము ఘనంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవమైన గురువారం కలెక్టరేట్లో ఉదయం నుంచి వేడుకలు ప్రారంభమవుతాయని తెలిపారు.

ఈ సందర్భంగా ఉదయం 09-45 ని?లకు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, ఆగమనము, 09-50 ని?లకు జిల్లా కలెక్టర్ ఆగమనం అనంతరం 09-55 ని?లకు జి. చిన్నారెడ్డి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు ముఖ్య అతిథి ఆగమనము, ఈ కార్యక్రమానికి 10-00 గం?లకు ముఖ్య అతిథి గారిచే జాతీయ పతాకావిష్కరణ, 10-05 ని?లకు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరిస్తారని , 10-15 నిఎలకు ముఖ్య అతిధి సందేశం ఉంటుందని కలెక్టర్ బాదావాత్ సంతోష్, పేర్కొన్నారు. ఈ సందర్భంగా. ఉదయం 10-45 నిఎలకు జిల్లాలోని ఆయా పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారని కలెక్టర్ తెలిపారు.

11-05 ని?లకు శకటాల ప్రదర్శన, 11-20 ని?లకు స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానము, 11-25 ని?లకు స్టాల్స్ సందర్శన, అనంతరం 11-40 ని?లకు జిల్లా వ్యాప్తంగా ఆయా శాఖల్లో ప్రతిభ చూపిన అధికారులు, సిబ్బందికి అవార్డుల ప్రధానోత్సవం చేసిన తర్వాత 12-30 ని?లకు వందన సమర్పణ ఉంటుందని కలెక్టర్ బాదావాత్ సంతోష్, వివరించారు. జిల్లా పోలీస్ పరేడ్ మైదానం లో అలాగే ప్రముఖులు, వీఐపీలు, స్వాతంత్ర్య సమరయోధులు, వారి కుటుంబాలు పాల్గొంటారు అని కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ ఆర్డిఓ , తాహసిల్దార్ తదితరులు ఉన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి ఆగస్టు 14:మెదక్ జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను బుదవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తో కలసి పరిశీలించారు. మైదానాన్ని పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. జెండా ఏర్పాట్లు, మైదానం సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లను పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. శకటాలు తిరిగే ప్రదేశమును ఏర్పాటు చేసే స్థలాలను చూశారు. వేదిక, సభకు హాజరయ్యే వారు కూర్చోవడానికి సిట్టింగ్ ఏర్పాట్లు పగడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. వాహనాల పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలన్నారు. వేడుకలకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా చూడాలన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిసత్తా రూపొందించాలన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ అధికారులు చూసుకోవాలని ఆదేశించారు.కార్యక్రమంలో మెదక్ ఆర్డిఓ రమాదేవి,అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ డి.ఎస్.పి ప్రసన్నకుమార్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తీరంగా యాత్ర



హుస్నాబాద్, ఆగస్టు 14 (తెలంగాణ కెరటం ప్రతినిధి) 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ, తమ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, బీజేవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి కర్ణకంటి నరేష్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలో హర్ ఘర్ తిరంగా యాత్ర చేపట్టారు. ఈ యాత్రలో సురేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాం గోపాల్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ లక్కిరెడ్డి తిరుమల, బీజేపీ ఎస్సీ మోర్చ అధికార ప్రతినిధి బత్తుల శంకర్ బాబు, మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తోట స్వరూప, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి వీరాచారి, హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్, చిగురుమామిడి మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్, అక్కన్నపేట మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు పోలోజు రాజేందర్, సీనియర్ నాయకులు చిట్టి వేణుగోపాల్ రెడ్డి, అక్కన్నపేట బీజేవైఎం అధ్యక్షులు సలేని తిరుపతి, ప్రధానకార్యదర్శి తగరం లక్ష్మణ్, టౌన్ ఉపాధ్యక్షులు తోట సమ్మయ్య, భగవాన్, మణికంఠ, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 14: మెదక్ జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలిస్టేషన్.. కొరకు నాటి తెలంగాణ ప్రభుత్వంలో కూడా ఎన్నో సార్లు, lఅధికారుల సబంధిత ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లను కోరడమైనది.. నేడు చనిపోయిన శ్రీనివాస్ లాగా గతంలో కూడా చౌరస్త నుండి ఐసిఐసిఐసి బ్యాంకు పోయే దారిలో కూడా ఇదివరకు ఎంతో మంది అమాయకుల, ప్రాణాలు, ఎంతోమంది చిన్నారుల ప్రాణాలు బలి గొన్న పరిస్థితి. కానీ పోలీస్ వ్యవస్థ పట్టించు కొని పరిస్థితి.ఇంకా ఎన్ని రోజులు ఈ మరణాలు దయచేసి.. ఎమ్మెల్యే.. సందబధిత అధికారులుమెదక్ జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలిస్టేషన్.. కొరకు నాటి తెలంగాణ ప్రభుత్వంలో కూడా.. ఎన్నో సార్లు, అధికారుల సబంధిత ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లను కోరడమైనది.. నేడు చనిపోయిన శ్రీనివాస్ లాగా గతంలో కూడా చౌరస్త నుండి ఐసిఐసిఐ బ్యాంకు పోయే దారిలో కూడా ఇదివరకు ఎంతో మంది అమాయకుల, ప్రాణాలు, ఎంతోమంది చిన్నారుల ప్రాణాలు బలి గొన్న పరిస్థితి... కానీ పోలీస్ వ్యవస్థ పట్టించు కొని పరిస్థితి.. ఇంకా ఎన్ని రోజులు ఈ మరణాలు దయచేసి. ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు, చర్యలు తీసుకోకపోతే ఇటువంటి సంఘటనలు మరెన్నో చూడవలసి వస్తుంది. దయచేసి ఈ ప్రదేశాలలో ట్రాఫిక్ పోలీసులను నియమించాలని మెదక్ పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# బీడీ కార్మికులు, ప్యాకర్లకు 04,వేలు జీవన భృతి ఇవ్వాలి

**-రాష్ట్ర నాయకులు మాసం నరేందర్**




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,14 : చేయూత పథకం క్రింద బీడీ కార్మికులు, ప్యాకర్లకు ప్రతి నెల 04,వేల రూపాయలు జీవన భృతి ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసం నరేందర్ అన్నారు. జగిత్యాల జిల్లాలోని కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం ముందు బీడీ కార్మికులు, బీడీ ప్యాకర్లతో కలిసి నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 07 లక్షల మంది బీడీ కార్మికులు ఉన్నారని, వీరికి గతంలో మాదిరిగా నెలలకు 20 రోజులు పని ఇవ్వడం లేదని, అతి తక్కువ పనితో వచ్చే బట్వాడాలతో కార్మికుల కుటుంబాలు బతకలేని పరిస్థితులు ఉన్నాయని, అందువలన బీడీలు చుట్టే కార్మికులకు, బీడీ ప్యాకర్స్ కు, బ్రాంచుమునీంలకు, గంపవాలా, బట్టివాలా మొదలైన కేటగిరీల వారందరికీ జీవన భృతి. ఇవ్వాలని కోరారు 2015 లో వేలాదిమంది కార్మికులతో చేసిన పోరాటాల ఫలితంగా ఈ రోజు నెలకు రూ.2016/- జీవన భృతి వస్తుందని, తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. నరేందర్ అన్నారు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 2014 ఫిబ్రవరి 28,వ తేదీ కంటే ముందు పిఎఫ్ నెంబర్ కలిగి ఉన్న కార్మికులకు మాత్రమే జీవన భృతి ఇస్తామని జీవో తీసుకువచ్చిందని 2014 తర్వాత పిఎఫ్ నెంబర్స్ వచ్చినవారు వందలాది మంది కార్మికులు ఉన్నారని, వీరికి గత 9 సం.లుగా జీవనభృతి రావడం లేదని రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని నరేందర్ తీవ్రంగా విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అతి తక్కువ వేతనాలతో బీడీ కార్మికులు బతుకుతున్నారన్నారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి సవరించిన కనీస వేతనాల జీవోను, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2023 నవంబర్ నెలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు (6) గ్యారెంటీ పథకాలను ప్రకటించిందని, ఇందులో నెలకు ఇస్తున్న 2016 రూపాయల జీవన భృతిని చేయూత పథకం కింద నాలుగు వేల (4000) రూపాయలకు పెంచి ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి 8 నెలలు గడిచినప్పటికీ చేయూత పథకం కింద నెలకు 4,000 రూపాయల జీవనభృతిని వెంటనే ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా 2014 ఫిబ్రవరి 28వ తేదీ కట్ ఆఫ్ తేదీని వెంటనే తొలగించి ఎలాంటి షరతులు ఆంక్షలు లేకుండా బీడీలు చుట్టే కార్మికులకు బీడీ ప్యాకర్లకు మునీములకు బట్టి వాళ్లకు బీడీ కమిషన్ దారులు అందరికీ చేయూత పథకం కింద ప్రతినెల 4000 రూపాయలను వెంటనే ఇవ్వాలని ఎం నరేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరేందర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిందం ప్రసాద్, జిల్లా నాయకులు ఆరెల్లి భీమయ్య, బీడీ కార్మికులు బీడీ ప్యాకర్లు, బీడీ మునీంలు కార్మికులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా చూడాలి.

**-జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు.**





తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 14: స్థానిక కౌడిపల్లి,నార్సింగి మండలకేంద్రంలో లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిసరాలు,మందులు నిల్వ ఉంచే గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవలాన్నారు. డాక్టర్లు అందుబాటులో ఉండాలన్నారు. మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవలాన్నారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండలాన్నారు.అంటూ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని వైరల్ ఫీవర్, డెంగు, మలేరియా లాంటివి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గురుకుల పాఠశాలలో కళాశాలలో సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శించిన మాజీ మహేష్ రెడ్డి జెడ్పిటిసి నాగిరెడ్డి



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి15 దోమ మండలం బాసుపల్లి గ్రామంలో ఆంధ్రజ్యోతి విలేఖరి ఆంజనేయులు మాతృమూర్తి మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి దోమ మాజీ జెడ్పిటిసి కొప్పుల నాగిరెడ్డి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ పరిగి మండల అధ్యక్షులు ఆర్ ఆంజనేయులు తదిరులు పాల్గొన్నారు...

# పట్టణం కు చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి టిప్పర్ లారీ చక్రాల కింద పడి మ్రుతి



మెదక్ జిల్లా మెదక్ పట్టణం లో రామదాసు చౌరస్తాలో మ్రుతుడు శ్రీనివాస్ వయస్సు 65 గత 30 సంవత్సరం ల నుండి పట్టణం లోని పెట్రోల్ పంపు లో పని చేసినాడు. ప్రస్తుతం ఇంటి పట్టున ఉంటున్నాడు. అందరితో కలిసి మేలిసి ఉండే వ్యక్తి. దురద్రష్టవశాత్తు రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన టిప్పర్ డీ కోనడంతో వేనుక చక్రం తలపై పోవడంతో అక్కడికక్కడ చనిపోయినాడు. సంఘటన స్థలానికి చేరుకొన్న పోలీసులు మ్రుత దేహన్ని బయటకు తీసి మరో వాహనంలో పోస్ట్ మార్టం కోసం పంపినారు. పట్టణ సి ఐ నాగరాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.....

## మల్లేష్ పటేల్ ను పరామర్శించిన వెన్న ఈశ్వరప్ప



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 15 బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సెంట్రల్ పిలిం సెన్సార్ బోర్డు మెంబర్ మల్లేష్ పటేల్ తండ్రి ఇటీవల మరణించగా ఈరోజు వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించిన బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప ఈ కార్యక్రమంలో పూడూర్ మండల్ బీజేపీ ఉపాధ్యక్షులు శ్రీశైలం పూడూర్ మండల్ బీజేవైఎం అధ్యక్షులు పాండు బీజేవైఎం నాయకులు రాజు నవీన్ పంతులు కిసాన్ మోర్చా నాయకులు రవీందర్ బీజేపీ నాయకులు సుభాన్ శ్రీనివాస్ పూడూర్ బూత్ అధ్యక్షులు రాజు సత్యనారాయణ జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది...

# కాంగ్రెస్ కార్యకర్త తిరుపతి రెడ్డి మృత్తి భాదకారం



దుబ్బాక:తోగుట,ఆగస్టు14,(తెలంగాణ కెరటం) తోగుట మండలం కన్గల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సోమగారి తిరుపతి రెడ్డి మృతి చెందడం బాధాకరం అని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియెజికవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గత ఐదు రోజుల క్రితం తిరుపతిరెడ్డి మరణించారు.విషయం తెలుసుకున్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి బుధవారం రోజున వారి కుటుంబ సభ్యలను పరమర్శించారు.ఈ సందర్భగా అయన మాట్లాడుతూ, తిరుపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ కి అనేక సేవలు అందించాడని ఆయన మృతి పార్టీకి తీరని లొటన్నారు.అయన వెంట కాంగ్రెస్ జిల్లా నాయకులు గంధరి లత నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి,నాయాకులు భూపాల్ రెడ్డి,భాషీర్,అంజిరెడ్డి,కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ రవీందర్ ను పరామర్శించిన

**-బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్**



దుబ్బాక:ఆగస్టు14,(తెలంగాణ కెరటం) దుబ్బాక మాజీ సర్పంచ్ శ్రీరామ్ రవీందర్ కు గత కొద్ది రోజుల క్రితం కాలికి గాయం అవ్వడం జరిగింది.ఈ సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ బుధవారం రోజున వారి నివాసంలో శ్రీరామ్ రవీందర్ ని పరామర్శించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పదవ వార్డు కౌన్సిలర్ కూరుపాటి బంగారయ్య, సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యే హనుమంతు షిండే జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి ఆగస్టు 14 కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే హన్మంతు షిండే జన్మదినం పురస్కరించుకొని పిట్లం మండలం అల్లాపూర్ గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే హన్మంతు షిండే ప్రారంభించారు. ఈ శిబిరంలో పది మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ బుగుడాల నవీన్, బాన్సువాడ డివిజన్ రెడ్ క్రాస్ చైర్మన్ వేణుగోపాల్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ నుంచి కామారెడ్డి జిల్లాకు చెందిన క్రీడాకారులు చెస్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ లో సత్తా చాటారు.



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి ఆగస్టు 14: పిట్లం కు చెందిన తక్కడపల్లి ప్రతిభ ఐదు బంగారు, వెండి పతకాలు సాధించారు. విజయ రాఘవేందర్ రెండు వెండి పతకాలు పొందారు. ఏషియన్ గేమ్స్ లో ఒకటి, ఇండియన్ ఓపెన్ గేమ్ లో ఒకటి చొప్పున పతకాలు పొందారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన తక్కడపల్లి ప్రతిభ, విజయ రాఘవేందర్ లకు శాలువాలు కప్పి అభినందించారు.

# కోనేరు సంస్థ ఆధ్వర్యంలో చిరుధాన్యాల సాగుపై చెంచులకు అవగాహన.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 14): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదర మండల పరిధిలోని మద్దిమడుగు గ్రామంలో బుధవారం కోనేరు సంస్థ ఏర్పాటుచేసిన చెంచుల జీవనం విధానం పై మరియు చిరుధాన్యాల ఉపయోగము పెరటి తోటల ఉపయోగము గురించి చెంచులకు వివరించారు. అంతేకాకుండా గ్రామంలో ఉన్నటువంటి ఉపాధి హామీ జాబ్ కార్డుల సమస్యలపై ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేశారు. తదుపరి ఉడిమిళ్ళ గ్రామంలో ఉన్నటువంటి ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వంటశాలను మరియు స్నానపు గదులను పరిశీలించారు. అయితే విద్యార్థులు నిత్యం వాడుతున్న నీరు బట్టలు ఉతకడానికి స్నానం చేయడానికి వాడే నీళ్లన్నీ కూడా పాఠశాల ప్రహరీ పక్కన ఉన్న గుంతలో నిల్వ ఉండే అపరిశుభ్రముగా తయారైనదని ఇట్టి విషయంలో సంబంధిత పంచాయతీ కార్యదర్శికి తెలియజేసి పరిష్కార మార్గం ద్వారా నీరు నిలవకుండా ఉండేటట్లు చేయవలసిందిగా సూచించారు. అయిన అక్కడ ఉన్న నీటి నిలువ గుంతను వెంటనే తొలగించి శాశ్వత పరిష్కార నిమిత్తము సంబంధిత డిటిడిఓకి లేఖ ద్వారా తెలియజేశారు. మరియు ఇట్టి విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, స్థానిక సిబ్బంది. మరియు కోనేరు సంస్థ ప్రతినిధులు సురేష్, బాలకృష్ణ, పాల్గొన్నారు.

కే వెంకటయ్య మండల పంచాయతీ అధికారి పదర

# ఎస్సీ, ఎస్టీ కేటగిరికి చెందిన ఐదు నుంచి 10వ తరగతి చదువుకునే విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేత




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14: కామారెడ్డి కెనరా బ్యాంక్ బ్రాంచ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యా జ్యోతి ఉపకార వేతనాల పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ కేటగిరికి చెందిన ఐదు నుంచి 10వ తరగతి చదువుకునే విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించినట్లు ఎల్ డి ఎం రవికాంత్ తెలిపారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడి దయానంద్, డీఈఓ రాజు, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ లాలూ నాయక్ చేతులమీదుగా నగదు బహుమతులు అందజేశారు. జిల్లాలో మూడు లక్షల రూపాయలు సి ఎస్ ఆర్ యాక్టివిటీలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్సీ, ఎస్టీ బాలికలకు ఇచ్చామని ఎల్డిఎం రవికాంత్ తెలిపారు. నగదు బహుమతులను పొందిన విద్యార్థులను అభినందించారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవాలందించండి

**-సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**-వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత తప్పక పాటించాలి.**

**-అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్**



దుబ్బాక:ఆగస్టు14,(తెలంగాణ కెరటం) పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం అవుతాయని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ అన్నారు. బుధవారం తిమ్మాపూర్ లో పి హెచ్ సి సెంటర్ ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో పలు రికార్డులను పరిశీలించారు. ఫీవర్ సర్వే వివరాల పై , డెంగ్యూ జ్వరం వివరాలపై వైద్య సిబ్బందిని ఆరా తీశారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు. పిల్లలకు వ్యాక్సినేషన్ సక్రమంగా జరుగుతుందా లేదా అని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ఆనంద్ , డిఎల్పీఓ మల్లికార్జున్ రెడ్డి , గ్రామ ప్రత్యేక అధికారి, తహసీల్దార్ వెంకట్ రెడ్డి , ఎంపీడీవో భాస్కర్ శర్మ, ఎంపీ ఓ నరేందర్ రెడ్డి, తదితరులున్నారు.

# అమ్రాబాద్ ఎస్సైని సన్మానించిన ఎన్ ఎస్ యు ఐ నాయకులు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 14): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ ఎస్సైగా నూతనంగా వచ్చినటువంటి రమేష్ ని బుధవారం ఎన్ఎస్యుఐ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. అలాగే గ్రామాలలో యువత చెడు అలవాట్లకు అలవాటు బానిసలు కాకుండా చూడాలని మీ వంతు కృషి చేయాలని వార్ ఎస్ఐ ని కోరారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి యశ్వంత్ & యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంత్ నాయక్. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మండలి శివ, మధ్యల శ్రీకాంత్, పెర్మల యశ్వంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేట మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యుని కోసం నామినేషన్ వేసిన జాకీర్ హుస్సేన్.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 14): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ మున్సిపాలిటీ కో-ఆప్షన్ సభ్యునిగా బుధవారం అచ్చంపేట పట్టణ మున్సిపాలిటీలో పట్టణానికి చెందిన ఎండి. జాకీర్ హుస్సేన్ తన నామినేషన్ను మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బందికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో షేక్ గౌస్, మజ్ను, అయూబ్, నవాజ్, తదితరులు పాల్గొన్నారు.





# సీజన్ వ్యాధులపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి.

### -వైద్య ఆరోగ్య సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 14); సీజన్ వ్యాధుల పట్ల వైద్యులు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ వైద్య ఆరోగ్య సమీక్ష సమావేశం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా వైద్యాధికారి ,మరియు నియోజకవర్గ డాక్టర్లు సూపర్వైజర్లు హాస్పిటల్ సిబ్బందితో సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. సీజనల్ వ్యాధులపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా డాక్టర్లు పనిచేయాలని, కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖకు ఎక్కువగా నిధులు కేటాయిస్తూ ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా ముందుకెళ్తుందని, కాబట్టి వైద్యులందరూ సమయపాలన పాటిస్తూ పేద ప్రజలకు వైద్యం అందించడంలో విజయవంతం కావాలని కోరారు.



# సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందించిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 14 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని శంకరంపేట్ మండలానికి చెందిన శంకరం పేట్ మరియు మారశెట్పల్లి గ్రామాలు మరియు కంగ్టి మండలం లోని గైరాన్ తండా కి చెందిన సీఎం ఆర్ ఎఫ్ లబ్దిదారులకు అయన నివాసం లో చెక్కులను అందించిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి
చెక్కులను అందుకున్న లబ్దిదారులు శాసనసభ్యులు కు ధన్యవాధాలు తెలిపారు
కార్యక్రమం లో మండల నాయకులు రమేష్ చౌహన్, పిఏసిఎస్ నాగల్గిద్దా చైర్మన్ శ్రీకాంత్, సచిన్ పాటిల్,మారశెట్పల్లి నాయకులు జి కుమార్, అఖిలేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు

# నూతన గృహప్రవేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం :నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 14 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నాగల్ గిద్ద మండలం శేరీ దామరగిద్ద గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ పటేల్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు వారి కూతురు శ్రేయ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు పండరి, మాజీ బిఆర్ఎస్ అధ్యక్షుడు రామ్ శెట్టి. లక్ష్మారెడ్డి. మహమ్మద్ రఫీ. గణపతి పాటిల్. గణేష్ పాటిల్. దత్తు పాటిల్. సురేష్ రెడ్డి. ఎస్ లక్ష్మణ్. అంజి రెడ్డి. మాజీ ఎంపిటిసి బికె నాయక్. చింతల శంకర్. దశరథ్. రామ్ లఖన్ పాటిల్. ప్రేమ్ పాటిల్ తదితరులు ఉన్నారు.

# పట్టణంలో సెంట్రల్ లైటింగ్ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 14): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో ప్రధాన రహదారి వెంట ఉన్న సెంట్రల్ లైటింగ్ అమరుస్తున్న తీరును బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మరియు మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీను పరిశీలించారు. ప్రధాన రహదారి వెంట ఉన్న సెంట్రల్ లైటింగ్ ఎక్కడైతే లేఓ అన్నిచోట్ల లైటింగ్ సిస్టం ఉండాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



దుబ్బాక:ఆగస్టు14,(తెలంగాణ కెరటం) సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణానికి చెందిన శివరాత్రి మంజుల-కంతేశ్ ప్రథమ పుత్రిక మేఘన వివాహ నిమిత్తం రాష్ట్ర అధ్యక్షుడు గా పోటీ చేస్తున్న బూర మల్లేశం 5000/-రూపాయల నగదు మరియు పద్మశాలి సమాజం అద్యక్షులు గాజుల తిరుపతి 25 కేజీల బియ్యం ను వారికీ అందజేశారు.ఈ కార్యక్రమంలో పాండి పెద్ద చెరుకు కాశయ్య మరియు సమాజ సభ్యులు మంతురి చంద్రశేఖర్, కొండ రవి,చేగూరి నరేష్, తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా జరిగిన పిట్లం బంద్ కార్యక్రమం



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి ఆగస్టు 14 కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలో బంగ్లా దేశంలో హిందువులపై దాడులు మానభంగాలు అకృత్యాలకు నిరసనగా హిందూ సంఘాలు పిలుపు మేరకు పిట్లం బంద్ సంపూర్ణంగా జరిగింది. అత్యవసర సేవలు మినహా హోటల్లు, కిరాణా షాపులు, జనరల్ స్టోర్లు, బట్టల దుకాణాలు, ప్రైవేటు పాఠశాలలు అన్ని బంద్ కు సహకరించాయి.

# పోలీస్ కంట్రోల్ రూమ్ కు నూతన ఇన్స్పెక్టర్

### -బాధ్యతలు స్వీకరించిన ఇన్స్పెక్టర్ పి మల్లేష్ గౌడ్



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి పోలీస్ కంట్రోల్ రూమ్ నూతన ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన పి మల్లేష్ గౌడ్, తదానంతరం ఈరోజు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ని కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ అభినందించి. పోలీస్ కంట్రోల్ రూమ్ ఎల్లవేళలా అందుబాటులో ఉండి, వచ్చే ప్రతి ఫోన్ కాల్ కు ప్రజలతో మర్యాదగా మాట్లాడి వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించడంలో ఎలాంటి జాప్యం చేయకూడదని తెలిపారు. పోలీస్ కంట్రోల్ రూమ్ విధులు చాలా ముఖ్యమని విధులు నిర్వహించే సిబ్బందిని ప్రతిరోజు మానిటర్ చేయాలని సూచించారు. పోలీస్ కంట్రోల్ రూమ్ లో విధులు నిర్వహించే సిబ్బంది 24X7 అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు.

# ట్రాఫిక్ పోలీసుల డ్రంక్ అండ్ డ్రైవ్ లో జరిమానా

### -వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 05, మందికి ? 6,000/- వేల రూపాయల జరిమానాలి



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 05, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా ఈరోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 05 మందికి ? 6,000/-వేల రూపాయల జరిమాన విధించారు
ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# వెంకట్రావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన రెడ్డి శీను ముదిరాజ్



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా కొడంగల్ ప్రతినిధి 15దౌల్తాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట్ రావు కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు కాంగ్రెస్ నాయకులు ఆశప్ప ముదిరాజ్ భీమిరెడ్డి బుగ్గప్ప రాజేష్ పటేల్ జిగేల్ తదిరులు పాల్గొని నిండు నూరేళ్లు జీవించాలని ఆ దేవుని వేడుకున్న రెడ్డి శీను ముదిరాజ్ ఎల్లవేళలా సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకొని పుట్టినరోజుశుభాకాంక్షలు తెలిపిన దౌల్తాబాద్ మండల్ వివిధ నాయకులు ...

## అమెరికా పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగి విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రివర్యులు శ్రీధర్ బాబు



తెలంగాణ కెరీటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 15 పరిగి ఎమ్మెల్య డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డిస్వాగతం సుస్వాగతం 15 ఆగస్టు78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పరిగి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ దగ్గర జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఉదయం 8:30 గంటలకు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పాల్గొంటారు కాబట్టి జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలు పెద్ద ఎత్తున రావాల్సిందిగా కోరుచున్నాము
మీ
మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్...

# ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు షూ మరియు గుర్తింపు కార్డుల పంపిణీ





తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి ఆగస్టు 14 : మండలంలోని కల్లేపెల్లి గ్రామ ఆదర్శ యూత్ అసోసియేషన్ సభ్యులు బుధవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో చదువుతున్న 150 మంది విద్యార్థులకు, సుమారు 25,000 రూపాయల ఖరీదైన షూ లను అందజేశారు. అలాగే కోరుకొప్పుల రజినీకాంత్ 70 మంది విద్యార్థులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆదర్శ యూత్ అసోసియేషన్ సభ్యులను గ్రామస్థులు, పాఠశాలల ఉపాధ్యాయుల బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పర్శ సంతోష్, బుర్ర తిరుపతి, కెంగర్ల మోహన్, కోరుకొప్పుల శ్రీనివాస్, రజినీకాంత్ బుర్ర చారయ్య గౌడ్, ఉమ్మడి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రేకొండ లో ఉచిత మెగా వైద్య శిబిరం



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు 14 ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హెూప్ , సుసన్న ఫౌండేషన్ మరియు శ్రీనివాస విజన్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశామని సామాజిక వేత్త తిప్పారపు శ్రీనివాస్ తెలిపారు. ఈ వైద్య శిబిరానికి జన్నాపురెడ్డి సురేందర్ రెడ్డి హాజరై సందర్శించి వైద్య పరీక్షలు చేసుకొని వైద్య బృందాన్ని అభినందించారు. శిబిరంలో 327 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు , రక్త పరీక్షలు, బిపి , షుగర్ , ఎక్స్-రే, ఇ సి జి , కంటి పరీక్షలు మరియు అద్దాలు పంపిణీ చేశామని చెప్పారు ఈ మెడికల్ క్యాంపులో ఎక్సరే , ఈసీజీ , దంత పరీక్షలు కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ శిబిరంలో క్యాంపు కోఆర్డినేటర్ జయరాజు మరియు తోటపల్లి ఎలీషా గ్రామ పంచాయతీ కార్యదర్శి అజయ్ కుమార్, తాజా మాజీ సర్పంచ్ పిట్టల రజిత శ్రీనివాస్ , ఫీల్డ్ అసిస్టెంట్ తిరుపతి , డాక్టర్స్ వాణి , భారత్, అజయ్, మనోజ్ఞ , సంపత్ మరియుసౌజన్య , ఆశ్రయం పారామెడికల్ స్టాఫ్ మరియు ల్యాబ్ టెక్నీషియన్స్ :- కుసుమఫార్మసీ : స్వామి, సమూయేలు,నరసింహ, ఎక్స్ రే: సన బేగం , రవి, సుబ్రహ్మణ్యం చెంచల రవి తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ చైర్మన్ గా కృష్ణా గౌడ్ , వైస్ చైర్మన్ గా శ్రీనివాస్ ఎన్నిక



చేర్యాల కెరటం ప్రతినిధి ఆగస్టు 14: చేర్యాల పిఏసిఎస్ చైర్మన్ గా మేరుగు కృష్ణా గౌడ్,వైస్ చైర్మన్ గా వెలగల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. గత చైర్మన్ వైస్ చైర్మన్ ల పై రెండు రోజుల క్రితం అవిశ్వాసం పెట్టగా అది నెగ్గింది. బుధవారం చేర్యాల పిఏసిఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో చైర్మన్ గా ఐనాపూర్ గ్రామానికి చెందిన మేరుగు శ్రీనివాస్ గౌడ్ ను,చేర్యాల పట్టణానికి చెందిన వెలుగల శ్రీనివాస్ ను వైస్ ఛైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్ పేరును ఉనుముల బాల్ రెడ్డి ప్రతిపాదించగా, పర్వటకం మాధవరెడ్డి బలపరిచారు, వైస్ చైర్మన్ పేరును బత్తిని నర్సిములు ప్రతిపాదించగా బోడుగం జ్యోతి బలపర్చారు. ఈ ఎన్నికలో ఎన్నికల అధికారులుగా డీసీఓ కరుణ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ రగోతం రెడ్డి వ్యవహరించారు. త్వరలో ప్రమాణ స్వీకారం ఉంటుందని అధికారులు తెలిపారు. అనంతరం చైర్మన్ వైస్ చైర్మన్ లు మాట్లాడుతూ.. తమ ఎన్నికకు సహకరించిన డైరెక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. మేరుగు కృష్ణా, వెలుగల శ్రీనివాస్ లను మండల కాంగ్రెస్, పట్టణ అధ్యక్షులు కొమ్ము రవి, మంచాల చిరంజీవులు, కౌన్సిలర్లు ఆడెపు నరేష్, ముస్త్యాల తార యాదగిరి, నాయకులు దాసరి శ్రీకాంత్, సన్నీ, పాల లక్ష్మీనారాయణ, ముస్త్యాల కిష్టయ్య తదితరులు అభినందనలు తెలిపారు.

# విజిబుల్ పోలీసింగ్


## – క్షేత్ర స్థాయిలో పర్యటించిన రాచకొండ కమిషనర్..





మేడ్చల్ మల్కాజ్గిరి, ఆగస్టు 14 (తెలంగాణ కెరటం) రాచకొండ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం సుధీర్ బాబు ఐపిఎస్, కమిషనరేట్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యత ఇస్తూ నూతన పంథాలో శాంతి భద్రతల పరిరక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ అయ్యేలా, ప్రజల్లో పోలీసు వ్యవస్థ మీద నమ్మకం మరింత పెరిగేలా అధికారులు, సిబ్బందికి మార్గదర్శకత్వం చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా క్షేత్ర స్థాయిలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి ప్రేరణ కలిగించేలా కమిషనర్ స్వయంగా ఎల్బి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ ప్రాంతంలో పర్యటించినట్లు తెలిపారు. విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడి ప్రజలతో మమేకమై పని చేయాలనీ, వారితో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిని అదుపులో పెట్టాలని ఆదేశించారు. పలు వీధుల్లో స్థానిక ప్రజలతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రాచకొండ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం అన్ని వేళలా పోలీసు అధికారులు, సిబ్బంది నిబద్ధతతో పని చేస్తున్నారని అన్నారు, ఎటువంటి అత్యవసర పరిస్థితుల్లో అయినా నిర్భయంగా డయల్ 100, 112 టోల్ ఫ్రీ నంబర్ల ద్వారా పోలీసులకు ఫిర్యాధు చేయవచ్చని తెలిపారు. మహిళా రక్షణ కోసం షి టీమ్స్ బృందాలు అన్ని ప్రాంతాల్లో విధుల్లో ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బి నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్, మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి, డీసీపీ ఎస్ఓటీ మురళీధర్, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్ మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి.



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి: ..ధరణిలో మార్పులు చేసేందుకు రూ. 8 లక్షలు డిమాండ్. భూపాల్ రెడ్డితో పాటు సీనియర్ అసిస్టెంట్ మధుమోహన్ రెడ్డి ఇళ్లలో ఏసీబీ సోదాలు. నిన్న రాత్రి నుంచి ఇద్దరి ఇళ్లలో కొనసాగుతున్న అధికారుల తనిఖీలు. బాధితుడు జక్కిడి ముత్యంరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు తో జాయింట్ కలెక్టర్ ను ట్రాప్ చేసిన ఏసీబీ. బాధితుడు నుంచి డబ్బు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు. జాయింట్ కలెక్టర్ భూపాల్ రెడ్డి చెబితేనే తాను డబ్బులు తీసుకున్నట్లు ఏసీబీకి చెప్పిన సీనియర్ అసిస్టెంట్ మధుమోహన్ రెడ్డి

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రజ సేవకుడు నిమ్మ యాదయ్య





దుబ్బాక:ఆగస్టు13,(తెలంగాణ కెరటం) సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు మల్లయిపల్లి గ్రామానికి చెందిన సల్ల సంజీవరెడ్డికి ఇటీవలే ప్రమాదవశాత్తు తన పొలం వద్ద ట్రాక్టర్ నాగలి కాలు పై పడడంతో తీవ్ర గాయాలు అయ్యాయి విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి సంజీవరెడ్డి ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి ఎల్లప్పుడూ ప్రజా సేవలో నిమగ్నమై ఉంటూ వారి మంచి చెడులను అడిగి తెలుసుకుంటున్న తన వంతు సహాయ సహకారాలను అందజేస్తున్నట్లు నిమ్మ యాదయ్య తెలిపారు.అనంతరం గంధం శ్రీశైలం ఇటీవల బైక్ పై నుండి కింద పడడంతో గాయాలు అయి హాస్పిటల్ నుండి ఇంటికి వచ్చిన తర్వాత విషయం తెలుసుకొని శ్రీశైలం ను నిమ్మ యాదయ్య పరామర్శించడం జరిగిందన్నారు.

# ప్రేమించిన అమ్మాయి వెళ్లిపోయిందని ఉరేసుకున్న యువకుడు

తెలంగాణ కెరటం కౌడిపల్లి ప్రతినిధి ఆగస్టు 14 మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని కంచనపల్లి గ్రామంలో ప్రేమపెళ్లి విఫలమైందని మనస్థాపానికి గురైనయువకుడు ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన మండలంలోని కంచనపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాలప్రకారం గ్రామానికి చెందిన చౌదరిపేట ఆంజనేయులు(22) గత మూడు నెలల నుంచి చేగుంట మండలం వడియారం గ్రామానికి చెందిన ఓఅమ్మాయిని ప్రేమించాడు. రెండు వారాల క్రితం ఇరువురి కుటుంబసభ్యులకు తెలియకుండా పెళ్లి చేసుకున్నారు. అనంతరం ఇద్దరూకంచనపల్లికి వచ్చారు. ఈ విషయం అమ్మాయి తల్లిదండ్రులకు తెలిసింది. ఇరువురి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు పెద్దలు కూర్చొని మాట్లాడుతుండగా అమ్మాయి తన తల్లిదండ్రులతో వెళ్లిపోయింది. అప్పటినుంచి ఆంజనేయులు మనస్థాపానికి తీవ్ర మనోవేదనకుగురయ్యాడు. ఈ క్రమంలో బుధవారం పొలం వద్దకు వెళు _న్నానని తల్లిలలితకు చెప్పి.. అక్కడ చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యచేసుకున్నాడు. తల్లిదండ్రులు అతనికి ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. పొలం వద్దకువెళ్లి చూడగా ఆంజనేయులు మద్ది చెట్టుకు వేలాడుతూ శవమై కనిపించాడు. మృతునికి తల్లిదండ్రులు మల్లేశం లలిత ఉన్నారు. తండ్రిమల్లేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు



చేస్తున్నట్లు ఎస్ఐబరంజిత్ కుమార్ రెడ్డి తెలిపారు.

# ఎర్రకోటలో స్వాతంత్ర్య వేడుకలకు ఖమ్మం విద్యార్థినికి ఆహ్వానం




78వ స్వాతంత్ర్య వేడుకలకు దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట ముస్తాబైంది. ఈ వేడుకలకు దేశం నలుమూల నుంచి ప్రత్యేక అతిథులను కేంద్ర ప్రభుత్వం ఆహ్వానించింది. వివిధ రంగాల్లో ప్రత్యేక సేవలు అందించటం ద్వారా గుర్తింపు పొందిన సామాన్యులను.. అతిథులుగా కేంద్ర ప్రభుత్వం ఆహ్వానించటం ఆనవాయితీ. అయితే.. ఆ ప్రత్యేక అతిథుల జాబితాలో తెలంగాణకు చెందినవాళ్లు కూడా ఉండటం విశేషం. అతిథుల జాబితాలో రైతు ఉత్పత్తి సంస్థల ప్రతినిధులు.. అంగన్‌వాడీ కార్యకర్తలు.. ఆశా కార్యకర్తలు.. విద్యార్థులు.. ఉపాధ్యాయులు.. సామాజిక కార్యకర్తలు.. ఇలా చాలామందే ఉన్నారు. దేశ సాధికారత కోసం చేస్తున్న కృషికి గుర్తింపుగా వీళ్లందరిని వేడుకల్లో పాల్గొనాల్సిందిగా కేంద్రం ప్రత్యేక ఆహ్వానాలు పంపింది. ఈ క్రమంలోనే.. ఖమ్మం జిల్లాకు చెందిన పదో తరగతి విద్యార్థినికి కూడా కేంద్రం నుంచి ఆహ్వానం అందటం గమనార్హం. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలోని.. తెలంగాణ గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న వి గ్రేషిత.. ఎర్రకోట వేడుకలకు హాజరుకావాలని కేంద్రం నుంచి పిలుపు వచ్చింది. స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనేందుకు కేంద్రం నుంచి ఆహ్వానం రావడం పట్ల గ్రేషిత హర్షం వ్యక్తం చేసింది. ఆమె కుటుంబ సభ్యులు, తోటి విద్యార్థులు, స్కూల్ యాజమాన్యం గ్రేషితను అభినందించారు. మరోవైపు.. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆహ్వానం అందుకున్న పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయురాలు కూర సుజాత కూడా ఆనందం వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి ఈ అరుదైన అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. మే 2024లో గుజరాత్‌లో జరిగిన జాతీయ స్థాయి ప్రేరణ కార్యక్రమంలో పాల్గొన్న సుజాత.. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించారు. వీళ్లతో పాటు.. మహబూబ్ నగర్ జిల్లా అమిస్తాపూర్‌కు చెందిన శశాంక్ విశ్వనాథ్‌కు కూడా.. ఎర్రకోటలో నిర్వహించే స్వాతంత్ర్య వేడుకలకు కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక ఆహ్వానం అందించారు. ఈ ఆహ్వానం పట్ల విశ్వనాథ్ కూడా తన తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి అవకాశం కొద్ది మందికే దొరుకుతుందని.. అందులో తనకు ఇలాంటి ఛాన్స్ దొరకటం తన అదృష్టమని చెప్పుకొచ్చారు.

# హైదరాబాద్ మెట్రో స్టేషన్లలో పార్కింగ్ ఫీజులు వసూలు

హైదరాబాద్ మెట్రో స్టేషన్లలో పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారంటూ బుధవారం(ఆగస్టు 14) ఉదయం నుంచి.. నాగోల్ స్టేషన్‌లో ప్రయాణికులు తీవ్ర ఆందోళనలు చేస్తున్న విషయం తెలిసిందే. దీనిపై.. అటు నగరవాసుల నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమవుతోంది. ఇదే విషయమై నెట్టింట.. రకరకాల వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే.. ఈ పార్కింగ్ ఫీజుల విషయంపై మెట్రో యాజమాన్యం స్పందిస్తూ.. పూర్తి క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేసింది. అయితే.. నాగోల్ మెట్రో స్టేషన్‌లో ఈరోజు పార్కింగ్ ఫీజు వసూలు చేసింది నిజమే కానీ.. ఇది కేవలం పైలట్ రన్ మాత్రమేనని మెట్రో యాజమాన్యం స్పష్టతనిచ్చింది. ఆగస్టు 25వ తేదీ నుంచి నాగోల్ మెట్రో స్టేషన్‌లో, సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి మియాపూర్ మెట్రో స్టేషన్‌లో పార్కింగ్ ఫీజుల వసూళ్లు అధికారికంగా ప్రారంభమవుతాయని మెట్రో యాజమాన్యం ప్రకటించింది. అయితే.. ఈరోజు పైలట్ రన్‌లో భాగంగానే.. వివిధ సిస్టమ్‌ల పని తీరు, సామర్థ్యాన్ని పరీక్షించడానికి నాగోల్ పార్కింగ్ సదుపాయంలో ట్రయల్ నిర్వహించినట్టు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ప్రయాణికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. మెట్రో స్టేషన్‌లో ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన మెట్రో యాజమాన్యం.. తమ ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నట్టు తెలిపింది. మరోవైపు.. పార్కింగ్ ఫీజు వసూలు చేయటంపై నెట్టింట తీవ్ర విమర్శలు రాగా.. అందులో చాలా మంది పార్కింగ్ సదుపాయల్లో ఉన్న అసౌకర్యాలను ఎత్తి చూపారు. ఈ విషయాన్ని కూడా పరిగణలోకి తీసుకున్న యాజమాన్యం.. వాటిపై కూడా క్లారిటీ ఇస్తూ.. పార్కింగ్ విషయంలో తీసుకురానున్న సౌకర్యాలను ప్రకటించింది.




# పాఠశాల విద్యార్థులకు ఆట వస్తువులను అందించిన స్వచ్ఛంద సేవకుడు



తెలంగాణ కెరటం :నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్ట 14 సంగారెడ్డి జిల్లా:నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్గిద్ద మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల కోరిక మేరకు విద్యార్థులకు ఆట వస్తువులు మరియు పాఠశాలకు మ్యూజిక్ సిస్టమ్ అందించిన గుఱ్ఱపు ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుఱ్ఱపు మచ్చేందర్ అనంతరం వారిని సన్మానించిన పాఠశాల ప్రధాన అధ్యాపకులు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ బాషిత్,నారాయణఖేడ్ మండల తాజా మాజీ జడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్ నాయక్,నాగల్గిద్ద మండల తాజా మాజీ వైస్ ఎంపీపీ పండరి యాదవ్,నారాయణఖేడ్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నమ్లిమెట్ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి,నారాయణఖేడ్ మండల బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు మరియు రుద్రారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ ప్రభాకర్, కృష్ణాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణ రెడ్డి,సత్యగామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రాజిరెడ్డి,శ్రీకాంత్ మున్సిపల్ 4వ డివిజన్ అధ్యక్షులు, గీత పారిశ్రామిక సంఘం తాలూకా డైరెక్టర్ శంకర్ గౌడ్,ఫౌండేషన్ ప్రతినిధులు హర్షవర్ధన్ రెడ్డి,శ్రీనివాస్,అభి పవర్ తదితరులు పాల్గొన్నారు.

# తైబజార్ వసూలు చేసే వ్యక్తిపై ఒక స్వీట్ షాపు యజమాని భార్య దౌర్జన్యం చేసి దాడికి యత్నించగా, ముగ్గురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

దుబ్బాక:ఆగస్టు14,(తెలంగాణ కెరటం) తైబజార్ వసూలు చేసే వ్యక్తిపై ఒక స్వీట్ షాపు యజమాని భార్య దౌర్జన్యం చేసి దాడికి యత్నించగా, ముగ్గురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిన ఘటన దుబ్బాక పట్టణంలో బుధవారం చోటుచేసుకుంది. దుబ్బాక ఎస్సై వి.గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం దుబ్బాక పట్టణంలోని శ్రీ బాలాజీ మిఠాయి భండార్ నిర్వాహకులు స్థానిక బస్టాండ్ వద్ద స్వీట్ దుకాణం నిర్వహిస్తున్నారు. వారి దుకాణం ముందు మెట్ల వద్ద మిర్చీ, సమోసా బండి నిర్వహిస్తుండడంతో, తైబజార్ ఇవ్వాలని తైబజార్ నిర్వాహకులు గత కొన్ని రోజులుగా కోరుతున్నారు. స్వీట్ దుకాణం వారు తైబజార్ ఇవ్వకపోవడంతో తై బజార్ నిర్వాహకులు మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేయగా, మున్సిపల్ సిబ్బంది దుకాణం ముందు ఉన్న మిర్చీ బండిని ట్రాక్టర్ లో వేసే ప్రయత్నం చేశారు.దాంతో స్వీట్ షాప్ నిర్వాహకులు తైబజార్ నిర్వాహకులతో మంగళవారం సాయంత్రం వాగ్వివాదానికి దిగారు. స్వీట్ షాపు యజమాని మోహన్లాల్ భార్య మేకాదేవి దుకాణం నుంచి కోపంగా బయటకు వచ్చి, తై బజార్ నిర్వాహకుడు రమేష్ ను ఇష్టా రీతిన దూషిస్తూ, నెట్టివేసే ప్రయత్నం చేసింది. దీనితో తై బజార్ నిర్వాహకుడు బావాజీ రమేష్ దుబ్బాక పోలీస్ స్టేషన్లో బుధవారం ఫిర్యాదు చేశారు. అతడిచ్చిన ఫిర్యాదు ఆధారంగ బాలాజీ మిఠాయి భండార్ దుకాణం యజమాని మోహన్లాల్, అతని భార్య మేకాదేవి వారితోపాటు మరో వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

# తెలంగాణ రాజ్యసభ స్థానానికి అభిషేక్ సింఘ్వీ పేరు ఖరారు




కాంగ్రెస్ రాజకీయంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ మాజీ నేత కే కేశవరావు ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరటంతో పాటు.. తన రాజ్యసభ సభ్యత్వానికి కూడా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో.. ఆ స్థానం ఖాళీ కాగా.. ఈరోజు తెలంగాణ సహా పలు రాష్ట్రాల రాజ్యసభ సభ్యుల ఉపఎన్నికలకు కేంద్రం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ క్రమంలోనే.. కేకే స్థానంలో తెలంగాణ నుంచి రాజ్యసభకు ఎవరు వెళ్లనున్నరన్న ఉత్కంఠకు తెర దించుతూ.. ఏఐసీసీ అధికారిక ప్రకటన విడుదల చేసింది. తెలంగాణ నుంచి రాజ్యసభకు అభిషేక్ మను సింఘ్వీని పంపనున్నట్లు కాంగ్రెస్ పార్టీ యాజమాన్యం ప్రకటించింది. అభిషేక్ మను సింఘ్వీ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత కాగా.. 2006 నుంచి రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచి హస్తం పార్టీ తరఫున రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. గతంలో.. తెలంగాణ రాజకీయాల్లో మను సింఘ్వీ తనదైన పాత్ర పోషించటం గమనార్హం. అయితే.. ఈ ఎంపీ స్థానానికి మరో రెండేళ్ల పదవీకాలం మిగిలి ఉన్నందున.. సింఘ్వీకి రాజ్యసభ సీటు దక్కటమనేది.. తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ బలంపై ఆధారపడి ఉంటుంది. ఎలాగూ అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉండటంతో.. ఈ సీటును తామే గెలుచుకుని, రాజ్యసభలో తమ బలాన్ని 27కు పెంచుకుంటామన్న ధీమాలో కాంగ్రెస్ అధిష్ఠానం ఉంది. అయితే.. తొమ్మిది రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న 12 రాజ్యసభ స్థానాలకు ఉపఎన్నికలు జరగనున్నారు. ఈ 12 రాజ్యసభ స్థానాల ఉపఎన్నికలకు గానూ ఆగస్టు 14న నోటిఫికేషన్ విడుదలైంది. ఆగస్టు 21 వరకు నామినేషన్లు వేయడానికి చివరి గడువు. మహారాష్ట్ర, అస్సాం, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, త్రిపుర రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు ఆగస్టు 26 లోపు, బీహార్, ఒడిశా, హర్యానా, రాజస్థాన్ తెలంగాణ రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు 27లోపు నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు అవకాశం ఉంది. ఇక.. సెప్టెంబర్ 3వ తేదీన ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు రాజ్యసభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కించనున్నారు. అయితే.. సిట్టింగ్ సభ్యులు లోక్ సభకు ఎన్నికవటం వల్ల పది రాజ్యసభ స్థానాలు ఖాళీ అయ్యాయి. మరోవైపు... తెలంగాణ, ఒడిశాలో కూడా ఆ స్థానాల్లోని నేతలు రాజీనామాలు చేయటంతో.. మొత్తంగా 12 స్థానాలకు ఉపఎన్నికలు జరుగనున్నాయి. తెలంగాణలో కే కేశవ రావు.. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరగా.. తన రాజ్యసభ సభ్యత్వానికి కూడా రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఇక.. ఒడిశాలోనూ బిజూ జనతాదళ్ (బీజేడీ) ఎంపీ మమతా మొహంతా కూడా తన రాజ్యసభ సీటుతో పాటు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయటంతో.. ఆ స్థానం కూడా ఖాళీ అయ్యింది. దీంతో.. ఈ 12 స్థానాలకు గానూ.. సెప్టెంబరు 3వ తేదీన ఎన్నికలు నిర్వహించి అదే రోజు ఫలితాలు వెల్లడించనున్నారు.

# వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో జూడాల తీవ్ర నిరసన




వరంగల్ ప్రతినిధి:పశ్చిమ బెంగాల్లో పీజీ వైద్య విద్యార్థిని పై జరిగిన అత్యాచార ఘటనను నిరసిస్తూ వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి ప్రధాన గేటు వద్ద జూనియర్ డాక్టర్లు, వైద్య విద్యార్థులు బుధవారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. సిబీఐ విచారణ జరిపి ఈ ఘటనలో భాగమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండ డాక్టర్ల రక్షణకు కేంద్ర రక్షణ చట్టం (సి పి ఎ) అమలు చేయాలి అని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి ఐ ఎం ఎ వరంగల్ నుండి డాక్టర్ అన్వర్ మియా, డాక్టర్ శ్రావణ్, టి జి యం సి సభ్యులు డాక్టర్ వేములపల్లి నరేష్ మద్దతు తెలిపారు.

## దేవాలయాల ధ్వంసం మతోన్మాదానికి దారితీయొచ్చు

-మున్సిపల్ వైస్ ఛైర్మెన్ నిమ్మ రాజీవ్ కుమార్ రెడ్డి



చేర్యాల కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 14: బంగ్లాదేశ్? లో హిందువులపై జరుగుతున్న దాడులు చాలా అమానుషమైనవని, దేవాలయాల ధ్వంసం మతోన్మాదానికి దారితీయొచ్చని మున్సిపల్ వైస్ ఛైర్మెన్ నిమ్మ రాజీవ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా బుధవారం విలేకరుల తో రాజీవ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఇదంతా రాడికల్? ఇస్లామిస్టులు చేస్తున్న దుశ్చర్యగా అయన అభివర్ణించారు. ప్రపంచానికి రాడికల్? ఇస్లాం నుంచి పెను ముప్పు పొంచి ఉందని అన్నారు. బంగ్లా హింసలో హిందువులూ, మైనార్టీలపై దాడులు ప్రపంచాన్ని నివ్వేరపరిచాయన్నారు. ఈ దృశ్యాలు హృదయవిదారకమన్నారు. ఇవి ప్రమాద తీవ్రతను చూపిస్తున్నాయని అయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై అంతర్జాతీయ సమాజం చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని రాజీవ్ రెడ్డి స్పష్టం చేశారు. బంగ్లాదేశ్‌లోని హిందువులు, బౌద్ధులు మొదలైన వారి భద్రతకు ఐక్యరాజ్యసమితి వెంటనే స్పందించి పరిస్థితిని చక్కదిద్దాలని దీనికి భారత ప్రధాని నరేంద్ర మోడీ చొరవ చూపాలని కోరారు. బంగ్లాదేశ్‌లోని హిందూ, ఇతర మతపరమైన మైనారిటీలకు చెందిన మహిళలపై లక్ష్యంగా చేసుకున్న హత్యలు, దోపిడీలు, దహనం, క్రూరమైన నేరాలు, హిందూ మందిరాలపై దాడులు సహించలేనివని రాజీవ్ రెడ్డి స్పష్టం చేశారు. హిందువులపై జరుగుతున్న దాడుల్ని ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అయన వివరించారు. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కౌన్సిలర్ పచ్చిమడ్లసతీష్ గౌడ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోతి దాసు,అరిగే కనకయ్య, తిరుపతి గౌడ్,సాగర్, అక్బర్, తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవగాహన కార్యక్రమం

-సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కే ప్రవీణ్ కుమార్







తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి రాజీవ్ రహదారి స్టేట్ హైవే నెంబర్ 1, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రంగదాంపల్లి, మిట్టపల్లి గ్రామాలలో ఉన్న విలేజ్ రోడ్డు భద్రత కమిటీ మెంబర్లతో రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవగాహన కార్యక్రమంలి ఈ సందర్భంగా సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ రాజీవ్ రహదారి స్టేట్ హైవే నెంబర్ వన్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపు యజమానులు తదితరులతో గతంలో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈరోజు రోడ్డు భద్రతా కమిటీ మెంబర్లతో రోడ్డు ప్రమాదాల నివారణ గురించి సమీక్ష నిర్వహించడం జరిగింది. ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే వెంటనే డయల్ 100, 108 అంబులెన్స్ కు మరియు పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అత్యవసరం అయితే సిపిఆర్ చేయాలని తెలిపారు. క్షతగాత్రులను కమిటీ మెంబర్లు వెంటనే ఆసుపత్రికి పంపించే ప్రయత్నం చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో మొదటి ఒక గంట గోల్డెన్ అవర్ అంటారు ఈ సమయంలో ఆసుపత్రికి చేర్పించడం ప్రాణాలు కాపాడడం చాలా ముఖ్యమని తెలిపారు. ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగి ట్రాఫిక్ జామ్ అయితే పోలీసులు వచ్చేలోపు క్లియర్ చేసే బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. అతివేగంగా అజాగ్రత్తగా వాహనాలు నడిపే వారిపై నిఘా పెట్టాలని సూచించారు. రోడ్డు భద్రత కమిటీ మెంబర్లు బాధ్యతగా వ్యవహరించి రోడ్డు ప్రమాదాల నివారణ గురించి కృషి చేయాలని తెలిపారు. రాత్రి సమయాలలో వాహనాలు ఏదైనా సాంకేతిక లోపంతో రోడ్డుపై నిలబడి ఉంటే ప్రమాదాలు జరగకుండా రోడ్డు పక్కకు పెట్టే ప్రయత్నాలు చెయ్యాలని సూచించారు. వాహనదారులు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు తగ్గించే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. వాహనం నడిపేటప్పుడు అజాగ్రత్తగా అతివేగం సెల్ఫోన్ మాట్లాడుతూ సీట్ బెల్ట్ పెట్టుకోకుండా వాహనాలు నడపవద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ ఎస్ఐ చంద్రం, ట్రాఫిక్ సిబ్బంది, మరియు త్రీ టౌన్ సిబ్బంది, ఇరు గ్రామాల రోడ్డు కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు రావు

-జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14: పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మాచారెడ్డి మండలం లక్ష్మీరావులపల్లి లో బుధవారం కలెక్టర్ పర్యటించారు. ఇటీవల డెంగీ పాజిటివ్ వచ్చి కోలుకున్న బాధితుల ఇంటికి వెళ్లి వివరాలు సేకరించారు. డెంగీ జ్వరం రావడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలించారు. ఇండ్ల ముందున్న డ్రమ్ములలో ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచరాదని సూచించారు. మురుగు కాలువలు శుభ్రంగా ఉంచాలని, ఫాగింగ్ చేయించాలని పంచాయతీ కార్యదర్శి విజయను ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రత పై గ్రామీణులకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. పరిసరాల్లో వర్షపు నీరు నీలువకుండా చూడాలన్నారు. వర్షం నీరు నిలువ ఉండడం వల్ల దోమలు వృద్ధి చెందుతాయని చెప్పారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి. జిల్లా కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మాచారెడ్డి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని హాజరు పట్టికను పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆదర్శ్ ను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ఎలాంటి రోగాలు వచ్చిన బాధితులు ఉన్నారని అరా తీశారు. జ్వరం, వాంతులు, విరచనాలు ఉన్న బాధితులు ఉన్నారని వైద్యాధికారి తెలిపారు. రక్త పరీక్షల, ఇన్ పేషెంట్, మందుల, ఆపరేషన్ థియేటర్ గదులను పరిశీలించారు. అందుతున్న వైద్య సేవల వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఉద్యోగులు ప్రతి ఒక్కరు రెండు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యాధికారి చంద్రశేఖర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి దయానంద్, డిపిఓ శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి పట్టణంలో 2 సంవత్సరాల బాలుడి అపహరణ........



తెలంగాణా కెరటం : మెట్ పల్లి ప్రతినిధి, ఆగష్టు 14ఎ బీమెట్ పల్లి పట్టణంలోని దుబ్బవాడలో నిన్న సాయంత్రం బ్లాక్ కలర్ పల్సర్ మీద వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి 2 సంవత్సరాల వయసు గల అబ్బాయిని ఎత్తుకొని వెళ్ళిపోయాడు....అబ్బాయి లేడు అన్న విషయం గమనించిన తల్లితండ్రులు చుట్టూ పక్కల ఎంత వెతికిన దొరకకపోవడంతో, మెట్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు, ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసిన పోలీసులు చుట్టూ పక్కల వున్నా సి సి కెమెరాలను పరీక్షించడంతో బాలుడిని ఎత్తుకెళ్లిన వ్యక్తి జగిత్యాల వైపుగా వెళ్లడని, దానికి సంబంధించిన అన్ని ఫొటోస్ చుట్టూ పక్కల వున్నా పోలీస్ స్టేషన్స్కి పంపించామని, సదరు వ్యక్తిని ఎవరు గుర్తు పట్టిన దగ్గర్లో వున్నా పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వవలసిందిగా మెట్ పల్లి సబ్ ఇన్స్పెక్టర్ "" చిరంజీవి""" ""తెలిపారు

## అన్వరుల్ ఉలూమ్ కళాశాలలో మైనారిటీ సంస్థల యాజమాన్యం ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ను ఘనంగా సన్మానించారు




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14:తెలంగాణ ప్రభుత్వ సలహాదారు (ఎస్సీ, ఎస్టీ, బీసీ & మైనార్టీలు) మహ్మద్ అలీ షబ్బీర్‌ను మంగళవారం న్యూ మల్లేపల్లి అన్వరుల్ ఉలూమ్ కళాశాలలో మైనారిటీ సంస్థల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. మైనారిటీ విద్యాసంస్థల హక్కుల పరిరక్షణకు కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి, షబ్బీర్ అలీలకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ కార్యక్రమం జరిగింది. ఈ ప్రయత్నాలలో వారికి డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్, తెలంగాణ (డి ఓ ఎస్ టి) ప్రక్రియ నుండి మినహాయింపు ఇవ్వడం మరియు మైనారిటీ వృత్తిపరమైన కళాశాలల్లో విద్యార్థుల చేరికను పెంచడాన్ని ఆమోదించడం వంటివి ఉన్నాయి...

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన - ప్రజ సేవకుడు నిమ్మ యాదయ్య





దుబ్బాక:ఆగస్టు14,(తెలంగాణ కెరటం)సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు మల్లయిపల్లి గ్రామానికి చెందిన సల్ల సంజీవరెడ్డికి ఇటీవలే ప్రమాదవశాత్తు తన పొలం వద్ద ట్రాక్టర్ నాగలి కాలు పై పడడంతో తీవ్ర గాయాలు అయ్యాయి విషయం తెలుసుకొని బుధవారం రోజున వారి ఇంటికి వెళ్లి సంజీవరెడ్డి ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి ఎల్లప్పుడూ ప్రజా సేవలో నిమగ్నమై ఉంటూ వారి మంచి చెడులను అడిగి తెలుసుకుంటున్న తన వంతు సహాయ సహకారాలను అందజేస్తున్నట్లు నిమ్మ యాదయ్య తెలిపారు. అనంతరం గంధం శ్రీశైలం ఇటీవల బైక్ పై నుండి కింద పడడంతో గాయాలు అయి హాస్పిటల్ నుండి ఇంటికి వచ్చిన తర్వాత విషయం తెలుసుకొని శ్రీశైలం ను నిమ్మ యాదయ్య పరామర్శించడం జరిగిందన్నారు.

## ప్రత్తి లో లింగాకర్షణ బుట్టలు వాడుకోవాలి

-మండల వ్యవసాయ అధికారి
-టి.నాగేందర్ రెడ్డి



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగష్టు 14,సిద్దిపేట జిల్లా మర్కుక్ గ్రామంలో ప్రత్తిని ఆశించే గులాబీ రంగు పురుగు నివారణకు లింగాకర్షణ ఏరలను పొలాల్లో దేశ్ పాండే ఫౌండేషన్ వారు మరియు మండల వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డిలు ప్రదర్శించారు. వారు మాట్లాడుతూ ఈ ఏరలను వాడటం వల్ల ఆడ తల్లి పురుగులు ఆకర్షించబడి బుట్టలో పడిపోవడం వల్ల పురుగు ఉద్రితి తగ్గుతుందని రైతులకు తెలియజేసారు. తద్వారా పురుగు మందులకు అయ్యే ఖర్చు తగ్గించుకోవచ్చు అని తెలియజేసారు. పురుగు ఉధృతి తెలుసుకోవడానికి ఎకరానికి 4 మరియు పురుగు నివారణకు ఎకరానికి 10 బుట్టలను అమర్చుకోవాలి. ఈ కార్యక్రమంలో దేశ్ పాండే ప్రతినిధి బాలకృష్ణ,వ్యవసాయ విస్తరణ అధికారులు రజినీకాంత్,విష్ణు వర్ధన్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలని సందర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు....

-పాఠశాల అభివృద్ధి కోసం అవసరమైన నిధులు ప్రభుత్వం నుండి విడుదల చేపించేలా కృషి చేస్తా.....



తెలంగాణా కెరటం : మెట్ పల్లి ప్రతినిధి, ఆగస్ట్ 14బీమల్లాపూర్ మండలం, సిరిపుర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ "జువ్వడి నర్సింగ రావు" సందర్శించారు అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటికి సంబందించిన వాటర్ ప్యూరిఫైడ్ ని ప్రారంభించారు . గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అక్కడికి వచ్చిన ప్రజలను అడిగి తెలుసుకున్నారు....ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య ఎలాంటి అంతరాలు లేవని, మండలంలోని ఎలాంటి సమస్యలైన డైరెక్ట్ గా తమ దగ్గరికి తీసుకునిరావాలని కోరారు, ఎల్లా వేళల ప్రజల్లో, ప్రజలకోసం పని చేస్తాం అని హామీ ఇచ్చారు..... అనంతరం సిరిపుర్ ప్రజలు, మరియు ఉపాధ్యాయులు""" జువ్వడి నర్సింగ రావు ""కి మర్యాద పూర్వకంగా సన్మానం చేశారు.....

## వసతి గృహం సంక్షేమ అధికారి చక్రధర్ ను అభినందించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14: మాచారెడ్డి మండల కేంద్రంలోని బీసీ వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో ఉన్న విద్యార్థుల వివరాలను వసతి గృహం సంక్షేమ అధికారి చక్రధర్ ను అడిగి తెలుసుకున్నారు. 58 మంది విద్యార్థులు వసతి గృహం లో ఉంటున్నారని సంక్షేమ అధికారి కలెక్టర్కు తెలిపారు. వసతి గృహం ఆవరణలోకి పాములు, తేలులు వస్తున్నాయా అని అరా తీశారు. ఎలాంటి విష జంతువులు రావడం లేదని సంక్షేమ అధికారి చక్రధర్ చెప్పారు. వసతి గృహంలోని సదుపాయాలు, సిబ్బంది గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నందున వసతి గృహం సంక్షేమ అధికారి చక్రధర్ ను అభినందించారు. వసతి గృహం లో ఉన్న విద్యార్థులకు జ్వరాలు వచ్చాయా అని అడిగారు. విద్యార్థులు అందరూ బాగున్నారు. ఎవరికి ఎలాంటి వ్యాధులు లేవని సంక్షేమ అధికారి చెప్పారు. ఐకెపి కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాచారెడ్డి: మాచారెడ్డి మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బుధవారం సందర్శించారు. మండల సమైక్య చేపట్టిన కార్యక్రమాలను మహిళలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించి అందించామని మహిళలు చెప్పారు. స్వశక్తితో మహిళలు వ్యాపారాలు చేపట్టి ఆర్థిక స్వాలంబన సాధించాలని సూచించారు. మహిళలు వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలైన గేదెల, చేపలు, కోళ్లు పెంపకం చేపట్టి ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. ఐకెపి కార్యాలయం ఆవరణలో చింత, జామ, నిమ్మ మొక్కలు నాటారు. కార్యక్రమంలో డిపిఓ శ్రీనివాసరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడి దయానంద్, డిఎల్పిఓ శ్రీనివాస్, ఎంపీడీవో గోపి, తాసిల్దార్ శ్వేత, పంచాయతీ కార్యదర్శి ఆస్మా బేగం, ఐకెపి అధికారులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ లో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్..

- జవహర్ నగర్, కీసర పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రాంతాలు..

- జవహర్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐగా శివశంకర్ నియామకం..



మేడ్చల్ మల్కాజిగిరి, ఆగష్టు 14 (తెలంగాణ కెరటం) : రాచకొండ కమిషనరేట్ పరిధిలో మరో నూతన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ జవహర్ నగర్ అందుబాటులోకి రానున్నట్లు కమిషనర్ సుధీర్ బాబు వెల్లడించారు. ఈ మేరకు రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్, కె.శివశంకర్ ను సీఐగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. జవహర్ నగర్ నూతన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవనాన్ని ఏర్పాటు చేసి త్వరలో ట్రాఫిక్ సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మల్కాజిగిరి ట్రాఫిక్ డీసీపీ మనోహర్,

# 36 వేల కోట్ల రికార్డు

సారించింది. వీటిలో ప్రపంచంలో దక్షిణ కొరియాకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ సందర్భంగా పలు కంపెనీలతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితో పాటు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్?బాబు చర్చలు, సంప్రదింపులు జరిపారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించి, రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవాలని ఆహ్వానించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకోచ్చే కంపెనీలకు ప్రభుత్వం తగినంత సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. దీంతో అమెరికన్ కంపెనీల తరహాలోనే కొరియన్ కంపెనీల నుంచి భారీ స్పందన లభించింది. హ్యుందాయ్ మోటార్స్ తెలంగాణలో మెగా ఆటోమోటివ్ పరీక్షా కేంద్రం ఏర్పాటుకు ఒప్పందం చేసుకుంది. తమ కంపెనీ రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్ సెంటర్ను హైదరాబాద్లో ఏర్పాటు చేసి గ్లోబల్ హబ్‌గా ఎంచుకుంటామని ప్రకటించింది. కంపెనీ కొత్త టెస్టింగ్ వాహనాలను తయారు చేసే సదుపాయం తెలంగాణలో అందుబాటులో ఉంటుందని అన్నారు. వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో వస్త్ర తయారీ పరిశ్రమలు నెలకొల్పుతున్న యంగ్‌వన్ కంపెనీ హైదరాబాద్‌లో ఫ్యాషన్ సిటీని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. అందుకు అవసరమయ్యే 10 ఎకరాల స్థలాన్ని ఎయిర్పోర్ట్ కు సమీపంలో కేటాయిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరఫున సమ్మతించే లేఖను ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి యంగ్‌వన్? ఛైర్మన్‌కు అందించారు..కాస్మెటిక్ ఇండస్ట్రీలో దక్షిణ కొరియా ప్రత్యేక స్థానముంది. ఆ రంగంలో పేరొందిన కంపెనీల పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కాస్మెటిక్స్ తయారీ పరిశ్రమలు నెలకొల్పేందుకు పరస్పర సహకారం కోరారు. తెలంగాణలో వీటి తయారీకి ఉన్న అవకాశాలు, సాధ్యాసాధ్యాలు అన్వేషించాలని కొరియన్ బ్యూటీ ఇండస్ట్రీ ట్రేడ్ అసోసియేషన్ ( KOBITA )తో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం చేసుకుంది.ఇదే సందర్భంగా మరో మూడు కొరియన్ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు తమ ప్రణాళికలను ప్రకటించాయి. డాంగ్‌బాంగ్ (%ణశీఅస్త్రఝఅస్త్ర%) ఫార్మా కంపెనీ రూ. 200 కోట్ల పెట్టుబడితో ఏపీఐ తయారీ కేంద్రాన్ని నెలకొల్పనుంది. జేఐ టెక్ (%జీ×ుఎవష్ట్ర%) కంపెనీ ఎల్ఈడీ మెటీరియల్ తయారీ ప్లాంట్ తో పాటు రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్ కేంద్రం ఏర్పాటుకు ముందుకొచ్చింది. రూ. 100 కోట్ల పెట్టుబడులకు సిద్ధపడింది. చావి( Chaevi ) కంపెనీ హైదరాబాద్‌లో ఈవీ ఛార్జింగ్ ఇన్‌ఫ్రాని తయారు చేయనున్నట్లు ప్రకటించింది. ఎల్ ఎస్ గ్రూప్, పోస్కో, ఎల్జీ, శామ్సంగ్ సీ అండ్ టీ, శామ్సంగ్ హెల్త్ కేర్, క్రాఫ్టన్, యూయూ ఫార్మా, జీఎస్ కాల్టెక్స్ కంపెనీల ప్రతినిధులతోనూ ముఖ్యమంత్రి బృందం చర్చలు జరిపింది. భవిష్యత్తు విస్తరణ ప్రణాళికలో భాగంగా తెలంగాణలో తమ పెట్టుబడులకు అనువైన గమ్య స్థానంగా ఎంచుకోవాలని ఆహ్వానించారు. పర్యటనలో భాగంగా కొరియాలోని చెంగియాచియోన్ స్ట్రీమ్ రీడెవలప్‌మెంట్, హాన్ రివర్‌ఫ్రంట్ బ్యూటిఫికేషన్ ప్రాజెక్టులను ముఖ్యమంత్రి బృందం సందర్శించింది. అక్కడ అనుసరించిన కొన్ని అద్భుతమైన నమూనాలను ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన మూసీ రివర్ ఫ్రంట్ డెవెలప్మెంట్ ప్రాజెక్టుకు వాటిని పరిగణనలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఆ ప్రాజెక్టుల అభివృద్ధికి అనుసరించిన విధానాలు, వాటిని నిర్వహిస్తున్న తీరును అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్శిటీని ముఖ్యమంత్రి సందర్శించారు. ఇటీవలి ఒలింపిక్స్? విజేతలెందరినో ఈ యూనివర్సిటీ తీర్చిదిద్దింది. మన రాష్ట్రంలోనూ అదే తరహాలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి యోచిస్తున్నారు.

# మహిళా సంఘాలు మరో అడుగు ముందుకెయ్యాలి

ఆర్థిక భద్రతతో పాటు సామాజిక భద్రత కల్పించేలా మహిళా సంఘాలు పని చేయాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. బ్యాంకు వెళ్లేక్కాలంటనే బయపడే స్థితి నుంచి బ్యాంకులు, ప్రభుత్వ సంస్థలకే రుణాలిచ్చే స్థాయికి మహిళా సంఘాలు ఎదిగాయని కితాబిచ్చారు. మహిళా భద్రత కోసం తమ ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాల్లో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషించాలని కోరారు. రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో బుధవారం నాడు జరిగిన స్త్రీనిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ 11 వ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర మంత్రి సీతక్క విచ్చేయగా, స్త్రీనిధి మహిళా సమాఖ్య సభ్యులు ఘన స్వాగతం పలికారు. స్త్రీనిధి సర్వసభ్య సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడిన సీతక్క..సమాజ పురోగతిలో, మహిళా ఆర్థిక అభ్యున్నతిలో మహిళా సంఘాల పాత్రను వివరించారు. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలు, ఇప్పుడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారిని మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు సీతక్క. మహిళలకు స్వయం ఉపాధి కల్పించడంలో స్త్రీనిధి ఘననీమమైన పాత్ర పోషించిందని చెప్పారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారులు, మైక్రో ఫైనాన్స్ సంస్థలు అవసరాలకు అప్పులిచ్చి మహిళలపై వడ్డీ భారాలు మోపేవారని తెలిపారు. వడ్డీ బారాలు భరించలేక ఎంతోమంది మహిళలు ఆత్మహత్య చేసుకున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేసారు. ప్రైవేటు రుణాలతో మహిళలు మరింత పేదరికంలోకి నెట్టివేయబడ్డారన్నారు. అందుకే మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కొప్పుల రాజు వంటి ఉన్నాతాధికారులు స్త్రీనిది ఫెడరేషన్ ను ఏర్పాటు చేశారని గుర్తు చేసారు. స్త్రీనిధి మూలంగా వడ్డీ వ్యాపారుల నుంచి మహిళలకు విముక్తి కలగడమే కాకుండా పేదరికాన్ని రూపు మాపే దిశలో మహిళా సంఘాలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం బాగుపడుతుందని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక ప్రగతే ఆ సమాజ ప్రగతి అని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పారని, ఆ మహనీయుని ఆలోచనలను తమ ప్రభుత్వం తూచా తప్పకుండా ఆచరిస్తుందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే మహిళా పక్షపాత ప్రభుత్వమన్నారు మంత్రి సీతక్క. తమ ప్రభుత్వ హాయంలో అమలవుతున్న మహిళా సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను వివరించారు. మహిళలకోసం రూ.500 కే గ్యాసు సిలిండర్, గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణంవంటి ఎన్నో కార్యక్రమాలను రాష్ట్రంలో అమలువుతున్నట్లు గుర్తు చేసారు. అయితే ఉచిత ప్రయాణాన్ని అవహేళన చేస్తూ కొందరు వీడియోలు రూపొందించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. మహిళా సాధికారతను తట్టుకోలేకే..ఆ స్కీంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రయాణ సమయంలో కుట్లు అల్లికల పనులు చేస్తే, ఎల్లిపాయ పొట్టు తీస్తే తప్పా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం మహిళలకు చేయూతగా నిలిస్తే ఎందుకంత అక్కసు వెల్లగక్కుతున్నారని ఫైర్ అయ్యారు. మహిళా సంక్షేమ పథకాలను ఎగతాళి చేస్తున్న వారికి మహిళలే బుద్దిచెప్పాలన్నారు. ఎవరెన్ని విమర్శలు చేసినా...తెలంగాణ ప్రదాత సోనియాగాంధీ మార్గదర్శకంలో మహిళా సాధికారత కోసం తమ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. లక్షల మంది మహిళలను కాంగ్రెస్ ప్రభుత్వాలు లక్ష్యాధికారులను చేసాయని..అదే తరహాలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంతో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. మహిళా ఉన్నతి తోనే తెలంగాణ ప్రగతి సాధ్యపడుతుందన్నారు సీతక్క. అమ్మ ఆదర్శ కమిటీలకు ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతలు అప్పచెప్పిన తర్వాత పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపడటమే దీనికి నిదర్శనమన్నారు. మహిళా సంఘాలను తమ ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రోత్సహిస్తుందని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కుట్టు పనులను మహిళా సంఘాలకు అప్పజెప్పామన్నారు. అంతే గాక జత కుట్టు కూలీని రూ. 50 నుంచి రూ. 70 పెంచినట్టు తెలిపారు. సచివాలయంలో ప్రారంభమైన మహిళా శక్తి క్యాంటీన్ లను జిల్లాలకు విస్తరిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. 17 రకాల వ్యాపారాల్లో మహిళా సంఘాలకు శిక్షణ ఇచ్చి వారిని మరింత ఆర్థికంగా బలోపేతం చేస్తామన్నారు. మహిళా సంఘాలకు రూ. 2 లక్షల రుణ భీమా, రూ.10 లక్షల ప్రమాద బీమా ను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తోందని గుర్తు చేసారు. మహిళలు గతంలో బ్యాంకులకు వెళ్లాలంటేనే భయపడేవారని, బ్యాంకులకు వెళ్లిన మహిళలను సమాజం చిన్నచూపు చూసేదని సీతక్క గుర్తు చేసారు. కాని ఆ అవరోధాలను అధిగమించి మహిళా సంఘాలు ఏర్పాటు చేసుకుని మహిళలు ఆర్థికంగా బలోపేతమయ్యారని తెలిపారు. ఒకప్పుడు బ్యాంకుల నుంచి, ప్రభుత్వాల నుంచి రుణాలు తీసుకున్న మహిళా సంఘాలు, ఇప్పుడు ప్రభుత్వ సంస్థలకు, బ్యాంకులకు ఆర్థిక సహాయం చేసే స్థాయికి ఎదిగాయని కితాబిచ్చారు. ప్రజలను వడ్డీలతో పట్టి పీడించే మైక్రో ఫైనాన్స్ సంస్థలు వద్దని, స్త్రీనిధి రుణాలు ముద్దని తెలిపారు. గ్రామీణ స్థాయిలో మహిళా సంఘాల్లో 63 లక్షల మంది మహిళలు చేరడమే, మహిళా సంఘాల పట్ల సమాజంలో గౌరవం పెరిగిందనడానికి నిదర్శనమన్నారు మంత్రి సీతక్క. 63 లక్షల మంది మహిళా సభ్యులు అనుకుంటే కానిది లేదన్నారు. అంతా ఒక్క మాట మీద నిలిస్తే సమాజంలో పెను మార్పులు సాధ్యమన్నారు.

అయితే మహిళా సంఘాలు స్వయం ఉపాధికే పరిమితం కాకుండా మరో అడుగు ముందుకు వేసి మహిళా రక్షణ కోసం పనిచేయాలని సీతక్క పిలుపునిచ్చారు. మహిళా భద్రత కోసం ప్రభుత్వాలు పనిచేస్తే సరిపోదని, మహిళా సంఘాలు తోడ్పాటునందించాలని కోరారు. వేధింపుల నుంచి మహిళలకి రక్షణ కల్పించే భాద్యతను స్వయం సహాయక సంఘాలు తీసుకోవాలన్నారు. మహిళల ఆర్థిక భద్రతతో పాటు సామాజిక భద్రత కల్పించేలా మహిళా సంఘాల పని చేయాలన్నారు. మహిళల్లో అభద్రతా భావాన్ని పోగొట్టేలా త్వరలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తాన్నారు. ఇందులో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషించాలన్నారు. మహిళలు లేకుంటే సృష్టి లేదు అనే ఆలోచన ప్రజల్లో పెరిగేలా అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఎన్కౌంటర్లతో సమాజంలో మార్పు రాదన్నారు. వరంగల్, దిశ ఎన్కౌంటర్లతో సమాజం మారలేదు, మహిళలపై వేదింపులు దాడులు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. అందుకే పాఠశాల గదుల నుంచే మార్పు మొదలయ్యేలా పాఠ్యాంశాలు భోదిస్తామన్నారు. ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్ క్యూర్ అన్నట్లుగా మహిళల మీద నేరాలు జరక్కుండా ఉండేందుకు రాష్ట్రవ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపడతామన్నారు. అందులో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషించాలని కోరారు. స్వయం సహాయక సంఘాల వెలుపల ఉన్న మహిళలను సంఘాల్లో చేర్పించే బాధ్యతను మహిళా సంఘాలు తీసుకోవాలన్నారు. సభ్యులు కోరిన విధంగా స్త్రీనిధి భవన నిర్మాణం కోసం హైదరాబాదులో స్థలం కేటాయించేందుకు తమ ప్రభుత్వ సిద్ధంగా ఉందని, ఈ అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి తగు నిర్ణయం తీసుకుంటామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.

పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ మాట్లాడుతూ..పేదరికాన్ని పొగొట్టేలా మహిళా సంఘాలు పనిచేయాలని కోరారు. స్వయం ఉపాధి తో సరిపెట్టకుండా, సమాజంలో ఉన్న రుగ్మతలను పారదోలేందుకు కృషి చేయాలన్నారు. గతంలో మాదిరిగా ఎస్ హెచ్ జీ లు గ్రామాల్లో సబ్ కమిటీలు నియమించుకుని ఆరోగ్యం, పోషకాహారం, లైగింక వేదింపులు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న రుగ్మతలను ఎదుర్కొవడం ఏ ఒక్కరికి సాధ్యం కాదని, అదే ఒక సంఘంగా ఏర్పడితే ఏ సమస్యనైనా అధిగమించవచ్చున్నారు. అందుకే మన చుట్టు ఉన్న పేదరికాన్ని పొగొట్టేలా మహిళా సంఘాలు పాటుపడాలని సూచించారు. సమస్యలున్నావారికి చేయుతనిచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ అధ్యక్షురాలు జీ ఇందిరా, మేనేజింగ్ డైరెక్టర్ విద్యాసాగర్ రెడ్డి,ఇతర ఉన్నతాధికారులు, స్త్రీనిధి మహిళా సభ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# మా పోటీ పొరుగు రాష్ట్రాలతో కాదు ప్రపంచంతోనే..




ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారగానే ఇక్కడి నుంచి పెట్టుబడులు అక్కడి తరలిపోతాయనే చర్చను కొందరు ప్రారంభించారని.. కానీ తన పోటీ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడుతో కాదని ప్రపంచంతోనేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరం, దేశంలోనే అత్యధికంగా ఉద్యోగాలు, ఉపాధి కల్పించే కాగ్నిజెంట్ తమ దగ్గర ఉందన్నారు. కుతుబ్ షాహీలు, నిజాంలు హైదరాబాద్‌ను నిర్మిస్తే... బ్రిటిషర్స్ సికింద్రాబాద్‌ను నిర్మించారని, 1992లో ఐటీ పరిశ్రమలకు నాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి శంకుస్థాపన చేస్తే ఆ తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి ఐటీ పరిశ్రమను అభివృద్ధి చేసి సైబరాబాద్‌ను నిర్మించారని తెలిపారు. ప్రస్తుత ప్రపంచ అవసరాలకు తగినట్లు తాము నాలుగో నగరం ఫ్యూచర్ సిటీ నిర్మించాలనుకుంటున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. చైనా ప్లస్ 1 కంట్రీ కోసం అమెరికా, సౌత్ కొరియా ఇతర దేశాలు ఏవైతే ఎదురుచూస్తున్నాయో... వాటన్నింటి ప్రశ్నలకు ఆ ఫ్యూచర్ సిటీ సమాధానం చెబుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తమ చిత్తశుద్ధి ఏమిటో ఫ్యూచర్ సిటీ అభివృద్దే నిరూపిస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు.

త్వరలోనే మరిన్ని ఒప్పందాలు..

అమెరికా, దక్షిణ కొరియాల్లో పది రోజుల పర్యటన తర్వాత తాను ఈ రోజే తిరిగి వచ్చానని, అక్కడ తాము కలిసిన ప్రతి ఒక్క వ్యాపారవేత్త, కార్పోరేట్ లీడర్స్ తెలంగాణ, హైదరాబాద్ ల్లో పెట్టుబడులు పెట్టేందుకు సానుకూలంగా ఉన్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తమ పర్యటనల ద్వారా రూ.31,500 కోట్ల పెట్టుబడులు, 30,750కి పైగా ఉద్యోగాలు లభించనున్నాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. త్వరలోనే మరిన్ని ఒప్పందాలు కుదుర్చుకోనుట్లు ముఖ్యమంత్రి చెప్పారు. పెట్టుబడులకు సంబంధించి సమావేశాల నిర్వహణ కోసం ఇన్వెస్టర్ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తామని సీఎం తెలిపారు. తెలంగాణకు మూడు రింగ్స్ ఉన్నాయని, మొదటిది కోర్ అర్బన్ ఏరియా హైదరాబాద్ అని, రెండోది అవుటర్ రింగు రోడ్డు–రీజినల్ రింగు రోడ్డు మధ్యన గల సెమీ–అర్బన్ ఏరియా అని, అక్కడ తాము తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. మూడోది రీజనల్ రింగ్ రోడ్ బయట ఉన్న గ్రామీణ తెలంగాణ, అక్కడ అన్ని రకాల ఆధునిక సౌకర్యాలతో ఆసియాలోనే అత్యుత్తమ గ్రామాలను అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. పక్క రాష్ట్రాలతో పోటీ పడడం నుంచి ప్రపంచంతో పోటీ పడేందుకు తమ ఆలోచనను ఎప్పుడో విస్తరించుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. కాగ్నిజెంట్ విస్తరణకు పూర్తి మద్దతు...కాగ్నిజెంట్ విస్తరణకు పూర్తి మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో కాగ్నిజెంట్‌కు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. హైదరాబాద్ లాగే కాగ్నిజెంట్ కూడా అంచెలంచెలుగా అభివృద్ధి చెందిందని, రాష్ట్రంలోనే అత్యధిక ఉద్యోగాలు కల్పిస్తున్న రెండో సంస్థగా కాగ్నిజెంట్ గుర్తింపు పొందిందని ముఖ్యమంత్రి అన్నారు. 2002లో హైదరాబాద్ లో ప్రారంభమైన కాగ్నిజెంట్ లక్ష మందికి ఉద్యోగాలు కల్పించేలా ఎదిగిందన్నారు. ఫ్యూచర్ సిటీలోనూ కాగ్నిజెంట్ ప్రాంగణం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. తెలంగాణ యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆకాంక్షించారు.

హైదరాబాద్ లాంటి నగరం ఎక్కడా లేదు...

హైదరాబాద్ వంటి పారిశ్రామిక అనుకూల నగరం మరెక్కడా లేదనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తమకు ప్రపంచంతోనే పోటీ అని, పక్క రాష్ట్రాలకు హైదరాబాద్ వంటి నగరం, అవుటర్ రింగు రోడ్డు, అంతర్జాతీయ విమానాశ్రయం, మంచి వాతావరణం లేవన్నారు. పరిశ్రమలు, సంస్థలకు ఇక్కడ తగినంత భద్రత, సంస్థలకు అవసరమైన యువశక్తి తెలంగాణలో ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం, దేశం ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్య పరిష్కరించాలంటే పారిశ్రామిక విధానం పారదర్శకంగా ఉండాలని, పెట్టుబడిదారులను ప్రోత్సహించే విధానం ఉండాలని తమ ప్రభుత్వం విశ్వసిస్తోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అందుకే ప్రభుత్వం మారినా విధానాల్లో మార్పు లేదని, ఇంకా వేగంగా, పారదర్శకంగా, పట్టుదలతో తమ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలనుకుంటోందన్నారు. పారిశ్రామిక వేత్తలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పెట్టుబడిదారులకు కావల్సిన అన్ని సౌకర్యాలు, అనుమతులు తాము కల్పిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

ప్రతి ఒక్కరూ హైదరాబాద్ గురించి మాట్లాడుతున్నారు... శ్రీధర్ బాబు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రిప్రపంచంలో ప్రతి ఒక్కరూ ఈ రోజు హైదరాబాద్ గురించే మాట్లాడుతున్నారని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఒక్క రోజులోనే ఇక్కడ ఐటీ రంగం అభివృద్ధి చెందలేదని, 1992లో నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఐటీ పరిశ్రమలకు శంకుస్థాపన చేస్తే తర్వాత పదేళ్లు పాలించినా మరో పార్టీకి చెందిన ముఖ్యమంత్రి, ఆ తర్వాత పదేళ్లు పాలించిన కాంగ్రెస్ ముఖ్యమంత్రులు ఇక్కడ ఐటీ పరిశ్రమను అభివృద్ధి చేశారని తెలిపారు. దావోస్ పర్యటనలో తాము కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్, కాగ్నిజెంట్ అమెరికన్ ప్రెసిడెంట్, ఈవీపీ సూర్య గుమ్మడితో క్యాంపస్ విస్తరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి పిలుపునకు స్పందించి ఆరు నెలల కాలంలోనే ఇక్కడ క్యాంపస్ విస్తరణ పూర్తి చేసి మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచం నేడు ఏఐ,సైబర్ సెక్యూరిటీ, క్వాంటమ్ వంటి విభిన్న రకాల ప్రతిభను అన్వేషిస్తోందన్నారు. అందుకు అవసరమైన నైపుణ్యాల అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల వసతులను కల్పించేందుకు తమ ముఖ్యమంత్రి దృష్టిసారించారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ క్రమంలోనే తాము ఏఐ సిటీ నిర్మించాలనుకుంటున్నట్లు వివరించారు.


హైదరాబాద్‌లో మా నెట్వర్క్‌లో కీలకమైన హబ్: సూర్య గుమ్మడి, కాగ్నిజెంట్ ఈవీపీ ప్రెసిడెంట్ కాగ్నిజెంట్ అమెరికన్‌తమ నెట్వర్క్‌లో హైదరాబాద్ కీలకమైన హబ్ అని కాగ్నిజెంట్ ఈవీపీ, కాగ్నిజెంట్ అమెరికన్ ప్రెసిడెంట్ సూర్య గుమ్మడి తెలిపారు. కాగ్నిజెంట్ నూతన ప్రాంగణం ప్రారంభం అనంతరం సూర్య గుమ్మడి మాట్లాడుతూ 2002 నుంచి కాగ్నిజెంట్ అభివృద్ధిలో కీలకమైన హైదరాబాద్‌లో నూతన స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ కేంద్రాన్ని ప్రారంభించినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా కాగ్నిజెంట్‌కు 3.46 లక్షల మంది ఉద్యోగులు ఉంటే అందులో భారతదేశంలో 2.40 లక్షల మంది, వారిలో 57 వేల మంది హైదరాబాద్‌లోనే ఉన్నారని వెల్లడించారు. ఇందులో 39 శాతం మంది మహిళలేనని తెలిపారు. అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌తో తమది వ్యూహాత్మకమైన పెట్టుబడి అని, స్థానికంగా ప్రతిభావంతులైన యువతకు ఉపాధి కల్పిస్తూ, ప్రపంచవ్యాప్తంగా ఏఐ, ఎంఎల్, డేటా ఇంజినీరింగ్, ఐవోటీలో కట్టింగ్ ఎడ్జ్ సమస్యలకు తమ హైదరాబాద్ కేంద్రం పరిష్కారం చూపిస్తుందని సూర్య తెలిపారు. తెలంగాణలో విద్యా, నైపుణ్య శిక్షణ, సమాజ సంక్షేమం, పర్యావరణ సుస్థిరాభివృద్ధికి తాము కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. హైదరాబాద్‌తో తమ నూతన విస్తరణకు సహకరించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూర్య గుమ్మడి కృతజ్ఞతలు తెలిపారు. కాగ్నిజెంట్ అభివృద్ధికి హైదరాబాద్ కేంద్రంగా ఉందని, నైపుణ్యాభివృద్ధి, ప్రతిభను ప్రోత్సహించడం, సాంకేతికత, ఆవిష్కరణల విషయంలో కాగ్నిజెంట్ తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి జయేష్ రంజన్, ముఖ్యమంత్రి కార్యదర్శి వేముల శ్రీనివాసులు, కాగ్నిజెంట్ ప్రతినిధులు క్యాథీ, జాన్‌కిమ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా నాట్య మండలి నెల రోజులు డ్రగ్స్ వ్యతిరేక కళా యాత్ర

ప్రజా నాట్య మండలి ఈ నెల 21నుంచి సెప్టెంబర్ 21 వరకు హైదరాబాద్ మహా నగరం లో డ్రగ్స్ వ్యతిరేకం గా ' డ్రగ్స్ ను నిర్మూలిద్దాం సమాజాన్ని మేలుకోలుపుద్దాం' పేరిట కళా యాత్ర నిర్వహిస్తున్నారు ఇందుకు సంబంధించిన గోడ పత్రిక ను రవీంద్ర భారతి లోని కళా భవన్ లో పర్యాటక సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు కార్యాలయం లో మంత్రి జూపల్లి ఆవిష్కరించారు కళా యాత్రలో హై స్కూల్ కళా శాలలు బస్తీ లు కాలనీ లలో ఇరవై మంది కళాకారులు నృత్యాలు నాటికలు ఇతర కళా రూపాలతో ప్రదర్శనలు ఇస్తారు గోడ పత్రిక ఆవిష్కరణలో ఆహ్వాన సంఘం సలహాదారు డి . జి.నరసింహా రావు, ప్రధాన కార్యదర్శి ఎంమారన్న, పి ఎన్ ఎం నాయకులు పి.మల్లేష్ జబ్బార్ తదితరులు పాల్గొన్నారు

# కొత్త దరఖాస్తుదారులకూ గృహజ్యోతి



పూలే ప్రజా భవన్ లో ట్రాన్స్ కో, జెన్ కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి అధికారులతో ఉప ముఖ్యమంత్రి సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా జెన్ కో నిర్వహించే విద్యుత్తు ఉత్పత్తి రంగ సంస్థల్లో ఏర్పడే సాంకేతిక సమస్యలను పరిష్కరించడానికి త్రిసభ్య కమిటీ వేయాలని సూచించారు. విద్యుత్ ఉత్పత్తి రంగ సంస్థల్లో ఏర్పడే సాంకేతిక సమస్యలను ఈ కుటీ క్షేత్రస్థాయికి వెళ్లి అధ్యయనం చేసి పరిష్కరించేందుకుతీసుకోవాల్సిన చర్యల గురించి నివేదిక ఇవ్వాలని చెప్పారు. ఎరిచ్చిన నివేదిక ఆధారంగా జెన్ కో సీఎండీ నిర్ణయం తీసుకుని విద్యుత్తు ఉత్పత్తికి అంతరాయం రాకుండా చూడాల్సిందిగా ఆదేశించారు. భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ యూనిట్ –1లో జనరేటర్ ట్రాన్స్ ఫార్మార్ మరమ్మతులు చేయాలా? ...లేక కొత్తది కోనుగోలు చేయాలా? అనే అంశాన్ని టెక్నికల్ కమిటీకి పరిశీలిస్తోందిని అన్నారు. డిసెంబర్ 2023కు ముందు గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల అమలుకుహా సంబంధించిహా తప్పనిసరిగా ఈ ప్రభుత్వానికి నివేదించాలని ఈ సందర్భంగా అధికారులకు భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. నిర్ణయాలను అమలు చేసే సమయంలో సీఎండీలు తప్పనిసరిగా ఎనర్జీ సెక్రెటరీని సంప్రదించాలని సూచించారు.జల విద్యుత్ కేంద్రాల్లో సాంకేతిక సమస్యలు ఎదురైతేవెంటనే తన దృష్టికి తీసుకురావాలని, ఇందులో ఎలాంటి ఆలసత్వం వహించవద్దని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం గురించి ఆరా తీశారు. గృహజ్యోతి పథకానికి అర్హులై ఉండి గతంలో దరఖాస్తు చేసుకోని వారికి తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించి గృహ జ్యోతి పథకాన్ని వారికి వర్తింపచేయాలని అధికారులను ఆదేశించారుఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో 227 సబ్ స్టేషన్ల నిర్మాణానికి ప్రక్రియ మొదలైందని చెప్పారు, అందులో 113 సబ్ స్టేషన్లకు స్థల సమస్య లేదని మిగతా వాటికి స్థలాలు కలెక్టర్లు కేటాయించాల్సి ఉందని చెప్పారు. కాళేశ్వరం, ఇతర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఎన్ని మెగావాట్ల విద్యుత్ ను ఉపయోగిస్తున్నారు? అందుకు ఎంత మేర ఖర్చు అవుతోందో మొత్తం వివరాలతో నివేదిక ఇవ్వాలని అధికారులకు స్పష్టంగా చెప్పారు. ఈ సమస్య సమావేశంలో ఎనర్జీ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ, ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, ట్రాన్స్ కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు




Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net